నరేంద్ర
దర్బార్ బత్తి
Narendra
DURBAR BATH.
నరేంద్ర
దర్బార్ బత్తి
INDRA PERFUMERY WORKS
P. B. NO. 23. KOLAR (MYSORE STATE)

ఆంధ్రపత్రిక

301679

Regd. No. M 1118

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం: 50 సంచిక 42

అన్ని శుభదినములలో బహూకరించుటకు
క్రొత్త సృష్టి! అందరికీ అవసరమైనది. ధర రు. 2-50 పోస్టేజి 85 న.పై.
లిఫ్‌కో శుభదిన ప్రేమకానుక
LIFCO., Madras-17; M. Damodaram & Co., Appah Bldgs., Madras-1; Venkatrama & Co., Vijayawada & Branches; and Higginbothams, Mount Road, Madras-2 & Railway Stalls.

సోమవారం 13-5-1963 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 4 పుటలు 7 నయాపైసలు

అరబ్ సమాఖ్య అవసరాలకు వీలుగా ఇరాక్‌లో కొత్త మంత్రివర్గం

బకర్ ప్రభుత్వం రాజీనామాకు జాతీయ విప్లవమండలి ఆమోదం

కొత్త ప్రభుత్వం ఏర్పాటుబాధ్యత పాతనాయకునికే అప్పగింత

కైరో, మే 12:

అహ్మద్ హస్సన్ బకర్ నాయకులుగా ఉన్న ఇరాకీ మంత్రివర్గం రాజీనామా చేసిందని అధికారపూర్వకమైన ఈజిప్షియన్ మధ్యప్రాచ్య వార్తాసంస్థ, రాత్రి ప్రకటించింది.

ఇరాకీ జాతీయ విప్లవమండలి, బకర్ మంత్రివర్గ రాజీనామాను ఆమోదించిందని గూడా యీ సంస్థ పేర్కొన్నది.

అధ్యక్షుడు అబ్దుల్ సలామ్ మహమ్మద్ అరిఫ్, యీ రాజీనామాను ఆమోదించి, బ్రిగేడియర్ బకర్‌కు కొత్త మంత్రివర్గ బాధ్యతను అప్పగించినట్లు బాగ్దాద్ రేడియో ప్రకటించిందని మధ్యప్రాచ్య వార్తాసంస్థ వెల్లడించింది.

మొనటి ప్రభుత్వ వారసత్వాన్ని నిర్మూలించవలసిన తన ప్రభుత్వం యత్నించినట్లు భావిస్తున్నానని బ్రిగేడియర్ బకర్ తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు.

ఈజిప్టు, సిరియా, ఇరాక్‌లమధ్య నూతన ఫెడరల్ రిపబ్లిక్ స్థాపన, ఇరాకీ విప్లవ జీవితంలో నూతన ఘట్టమనీ, కొత్త పరిస్థితులకు అనుగుణం నిరయినన కొత్త ప్రభుత్వాన్ని ఎన్నిక చేయటానికి ఒక కొత్త ప్రతిపదికను అవసరమైనదనీ బ్రిగేడియర్ బకర్ సూచించినట్లు యీ వార్తాసంస్థ తెలియజేసింది.

అయిదు సంవత్సరాలుగా అధికారంలోఉన్న జనరల్ కాసిమ్ ప్రభుత్వాన్ని కూలద్రోసిన తరువాత యీ సంవత్సరం ఫిబ్రవరి 8 నే యీ ఇరాకీ మంత్రివర్గం ఏర్పాటైంది. ఈ నివ్వంలో జనరల్ కాశిం కాల్చివేయబడ్డారు.

కాబినెట్ సభ్యుల్లో చాలమంది నాసర్ అనుయాయులైన బాథిస్టులు, మంత్రివర్గ నిర్మాణ సమయంలో వీరు ఎలాంటివారైందీ తెలియలేదు.

కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు బ్రిగేడియర్ బకర్ మంతనాలు సాగిస్తున్నారనీ 12 వ వాటికి కొత్త ప్రభుత్వం ఏర్పాటవుతుందనీ బాగ్దాద్ రేడియో పేర్కొన్నది.

కాంగ్రెస్‌లో స్వార్థపరులు

నెహ్రూ హెచ్చరిక

కాన్పూరు, మే 12: పార్టీ సభ్యత్వాన్ని, స్వార్థపరులను తొలగించి సంస్థను పటిష్టము చేయవలసిందిగా కాంగ్రెసు వాదులను నేడు ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ కోరారు.

న్యూఢిల్లీనుండి ఇక్కడికి ఎచ్చివచ్చిన కాంగ్రెసు కార్యకర్తల సమావేశములో మాట్లాడుతూ దేశానికి సేవచేసే ఉద్దేశ్యముతోగాక స్వార్థానికి వచ్చిన మీ ఉపయోగించి ఈ చివరికి అందులో స్థానములేదని, వారిని తరిమివేయాలని ప్రధాని అన్నారు.

కాంగ్రెసులో పేరుకుపోతున్న లోపాలు, అలక్ష్యత చైనా దురాక్రమణకన్న ప్రమాదకరమైందనీ; దృఢముగాను, ఐకమత్యముతోనుండి సరియైన పంథాలో నడిస్తే భారత దేశాన్ని ఎవరు ఓడించలేరనీ ఆయన అన్నారు.

న్యూఢిల్లీ, మే 12: నేడు జాతీయ పార్టీ సమ్మేళనం కార్యకర్తల దేశీయాంగ మంత్రి, శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నివాస ప్రాంగణం వెలుపల ప్రదర్శన జరిపారు. భారత దక్షిణ సరిహద్దులకు సంబంధించి నిర్బంధంలో ఉంచిన కార్యకర్తలను విడుదలచేయాలని వారు కోరుతున్నారు.

నాల్గవ ప్రణాళికలో విద్యుచ్ఛక్తి పథకాలు

ప్రాంతాలవారీగా ప్రతిపాదనల తయారీ

న్యూఢిల్లీ, మే 12: 4-వ ప్రణాళికలో విద్యుచ్ఛక్తి పథకరచనాబృందము ప్రస్తుతము విద్యుచ్ఛక్తి సర్వే సంఘము వారి సిఫారసులను పారిశ్రామిక తదితర లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని ప్రాంతాలవారీగా అదనపు విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి ప్రతిపాదనలను రూపొందిస్తున్నారు.

ఈ బృందము మొదటి సమావేశము ఇటీవల జరిగింది. నాల్గవ ప్రణాళిక ప్రారంభదశలోనే ప్రతిఫలము పొందాలంటే ఖరారుఅయిన అనేకపథకాలు అమలుకు చర్యలుతీసుకోవడము అవసరమని విద్యుత్ పథక రచనాబృందము అభిప్రాయపడుతున్నారు.

ఇప్పటి అంచనాను అనుసరించి నాల్గవ ప్రణాళిక అంతానికి ఉత్పాదనశక్తి 25 మిలియన్ కిలోవాట్లు ఉండవచ్చునుకుంటున్నారు.

ఈ ప్రతిపాదనలు బృందం ఆమోదించిన తరువాత అవి ప్రాంతాలవారీగా ఆయాసాప్తి ప్రతినిధులతో చర్చించబడుతాయి.

నాల్గవ ప్రణాళికలో అదనపు విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి కేంద్ర జలవిద్యుత్ మండలి ముసాయిదా ప్రతిపాదనలు తయారు చేసింది. వానిని గూర్చి రాష్ట్రాల అధికారులతో ప్రణాళిక సంఘం సభ్యులు ఇద్దరు, కేంద్ర జల విద్యుత్ మండలి చర్చించారు. ఈ చర్చల అధారంగా కేంద్ర జలవిద్యుత్ మండలి నాల్గవ ప్రణాళికలో విద్యుచ్ఛక్తి కార్యక్రమంపై ఒక నివేదికను తయారు చేస్తున్నట్లు తెలుస్తున్నది. త్వరలోనే దాని ఖరారుచేసి, విద్యుచ్ఛక్తి మంత్రిత్వశాఖకు పంపనున్నారు.

ఢాకాకు అయూబ్ ప్రయాణం

ఖాట్మండు, మే 12: పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ నేపాల్‌లో మూడు రోజుల పర్యటనను ముగించుకుని నేటిఉదయం కాట్మండునుండి ఢాకాకు తిరుగు ప్రయాణమయ్యారు. నేపాల్‌లో వారు శ్రీ మహేంద్ర, నేపాల్ ప్రభుత్వనాయకులతో చర్చలను జరిపారు.

అధ్యక్షుని వెంట నేపాల్ వచ్చిన పాకిస్తాన్ విదేశాంగమంత్రి, శ్రీ జుల్ఫీ భుట్టో రావల్పిండికి వెళ్తున్నారు.

సిరియా రాజకీయ ప్రతిష్టంభన

కైరో, మే 11: బాథిస్టువాయకుడు శ్రీ సలా ఎద్దీన్ బిటర్ నాయకత్వంలోని సిరియా ప్రభుత్వం రాజీనామా చేయటంతో ఆక్కడ రాజకీయ ప్రతిష్టంభన తాత్కాలికమైనదని అనుకున్నది. కాబినెట్‌ను గుప్పిట్లో పెట్టుకోవటానికి వివిధవర్గాలమధ్య కుమ్ములాట కోరుగా సాగుతున్నది.

శ్రీ బిటర్ రాజీనామాను విప్లవమండలి ఆమోదించినట్లు, నూతనప్రభుత్వ నిర్మాణ బాధ్యతను మాజీ సమాచార, సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీ సామియేల్ ఎల్-జండీకి అప్పగించినట్లు ఇక్కడికి అందిన వార్తలను బట్టి తెలుస్తున్నది.

శ్రీ జండీ యూదియనిస్టు.

జాతీయ మంత్రివర్గ స్థాపన, అందులో ప్రాతినిధ్యం సమస్యలపై బాథిస్టులు యూదియనిస్టులమధ్య పూర్తి ఒడంబడిక కుదిరేవరకు సిరియా పరిస్థితులు అనిశ్చితంగానే ఉంటుంటాయని సిరియా వ్యవహారాల నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మంత్రివర్గాన్ని ప్రకటించుటకు తమచేతి చేతల్లో పెట్టుకోటానికి యీ రెండు సంఘాలు కుమ్ములాడుకుంటున్నారు.

ఈ వారారంభంలో ప్రభుత్వశాఖల పంపిణీపై బాథిస్టు ప్రధాని శ్రీ బిటర్, యూదియన్ అనుకూలవర్గానికి నాయకుడైన ఉప ప్రధాని సిద్ అల్‌కాసెమ్‌కు మధ్య బయలుదేరిన అభిప్రాయభేదాలను పురస్కరించుకొని అయిదుగురు యూదియనిస్టు మంత్రులు, యిద్దరు సానుభూతిపరులు రాజీనామా చేసి ఉన్నారు.

డమాస్కస్ విద్యార్థులమధ్య కొట్లాట

కైరో, మే 12: డమాస్కస్ విశ్వవిద్యాలయంలో విభిన్న రాజకీయధోరణులగల విద్యార్థులమధ్య నిన్న చెలరేగిన పోరాటములో 20 మంది గాయపడ్డారని మధ్యప్రాచ్య వార్తాసంస్థ ప్రకటించింది. వీరిలో నలుగురి పరిస్థితి తీవ్రగాయాలు తగిలాయి.

ఈ విద్యార్థుల్లో ఒకవర్గ బాథిస్టు (సోషలిస్టు) పార్టీని బలపరచగా, ఇంకోవర్గం వారు ఈజిప్టు, ఇరాక్‌లతోఆరాయిస్ట్ కోరే పార్టీని బలపరచారని యీ వార్తాసంస్థ తెలిసింది.

సిరియన్ రాజధాని నగరంలో టాంకులు తిరుగుతున్నాగ నిగూడా యీ సంస్థ వెల్లడించింది.

గ్రామంపై దాడి తలపెట్టిన ఇద్దరు నాగనాయకులు హతం

—టూయెన్‌సాంగ్‌లో సంఘటన

కోహిమా, మే 12

ఈనెల 8-వ తేదీన టూయెన్‌సాంగ్ ప్రాంతములోని జాంకిరి గ్రామానికు, నాగవిద్రోహుల ముఠాకు జరిగిన పోరాటములో ఇద్దరు విద్రోహులఅధికార్లుచనిపోయారని నేడిక్కడికందిన వార్తలవల్ల తెలుస్తున్నది.

వేలికిరకం మరియుపాకులు, చేతిబాంబులు, ఆటోమేటిక్ అయుధాలతో 200 మంది నాగవిద్రోహులు జాంకిరిగ్రామంపై దాడిచేశారట. గ్రామస్థులు విద్రోహులను తీవ్రంగా ప్రతిఘటించి, వెనక్కి తరిమికొట్టారు. విద్రోహులు చనిపోయిన తమ అధికారుల యిద్దరి శవాలను వదిలిపెట్టి కాలికి బుద్ధిచెప్పారట.

బైరామ్ మొస్లెమ్ ఉత్సవసందర్భంగా ఇటీవల నైలునది (ఈజిప్టు) లో ఓడ మునిగి 190 మంది చనిపోయారు. ప్రమాదం పాలైనవారిని రక్షించడానికి వెళ్ళినవారు. చనిపోయినవారి శవాలను ఒడ్డుకు తీసుకువస్తున్న దృశ్యం.

చైనావ్యవహారంలో ఏపరిస్థితికైనా సిద్ధపడాలి: సంజీవయ్య హెచ్చరిక

మెదక్ జిల్లా ప్రజల ఘన స్వాగతం: అనేక గ్రామాల సందర్శనం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, మే 12:

సామ్యవాద నవసమాజ నిర్మాణసందర్భంలో కుల, మత, భాష ప్రాంతీయతత్వాలను విస్మరించడము అత్యావశ్యకమని, అప్పుడే దేశం సమైక్యముగా చైనా దురాక్రమణను ప్రతిఘటించగలమని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ దామోదరం సంజీవయ్య మెదకుజిల్లాప్రజలను నిన్న ఉద్బోధించారు.

మెదకుజిల్లా పర్యటనలో కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సంజీవయ్యకు, కేంద్రరక్షణవుత్పత్తి శాఖమంత్రి శ్రీ రఘురామయ్యకు అపూర్వమైన స్వాగతము లభించింది అనేక ప్రాంతాలలో రోడ్డుపొడుగునా ఆర్చీలు, తోరణాలు, కాంగ్రెసు జెండాలతో మనోహరముగా అలంకరించారు. ముఖ్యంగా నాయకులు సందర్శించిన సదాశివపేట, సంగారెడ్డి, జోగిపేట, మెదకు పట్టణాలలో ప్రజాసమరంభము పెల్లుబికింది. అన్నివర్గాల ప్రజలు ప్రధానముగా పేద ప్రజానీకము నేల ఈనినట్లు బహిరంగ సభలకు దూరాభారాలుకూడా సరకుచేయకుండా తరలివచ్చారు. మండుటెండలో మైళ్ళకొలది నడచి కష్టజీవుల ఆశాజ్యోతిగా పరిగణించబడిన శ్రీ దామోదరం సంజీవయ్యగారిపట్ల తమ అభిమానాన్ని ప్రదర్శించారు.

"చొక్కాలుకాని జనము గుంటలతరబడి కూర్చొని కాంగ్రెసు ధ్యేయమైన సామ్యవాద నవసమాజనిర్మాణాన్నిగురించి శ్రీ సంజీవయ్య అరటిపండువలె చేతులో పెట్టినట్లు వివరించుతూవుంటే ఆర్భరచకిత్తులై పులకితప్రాణులయితో విన్నారు. 11వ తేదీ ఉదయం 6 గంటలకు ప్రారంభమైన కాంగ్రెసు అధ్యక్షుని మెదకుజిల్లాయాత్ర రాత్రి 11 గంటలకు ముగిసింది. హైదరాబాద్ చేరుకునేసరికి రాత్రి 2 గంటలు అయింది.

శ్రీ సంజీవయ్య తమ ప్రసంగాలలో ప్రజానీకాన్ని ఉద్బోధిస్తూ, ఇలా అన్నారు: "కాంగ్రెసు పోరాడవస్తుకు 78 సంవత్సరాల ఉత్కృష్టమైన చరిత్రవుంది. గాంధీజీ నాయకత్వాన అహింసామార్గాన్న స్వరాజ్యము సాధించుకున్నాము. ఇదివరలో అపూర్వమైన సంఘటననిజాం నిరంకుశపాలనుండి తెలంగాణా ప్రజలకు విముక్తి స్వర్గీయ సర్దార్ పటేల్ చలవవల్ల జరిగింది. స్వరాజ్యము అనంతరం దేశంలో ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పుకున్నారు. ప్రణాళికల ద్వారా అభివృద్ధి సాధించుకొంటున్నారు. సోషలిజాన్ని ధ్యేయంగా నిర్ణయించుకొన్న కాంగ్రెసు ఆర్థిక అసమానతలను నిర్మూలించడానికి కంకణం కట్టుకొన్నది. అన్ని రంగాలలోను ఆటోమేటమైన అభివృద్ధి సాధించుకొంటున్న తరుణంలో చైనావారు దుర్మార్గముగా, రహస్యంగా, వెనుకవాటుగా మన భూభాగంపై దురాక్రమణ గావించారు. వీరి ఈ దుర్మార్గపు చూపత్ప్రపంచం ఖండించింది. ఇండియాను లొంగదీసి తద్వారా ఆసియాలో ఏకస్వామ్యాధిపత్యము సంపాదించాలని చైనావారి దురాశ. కాని ఈ దుర్మార్గాన్ని సహించేది లేదని 43 కోట్ల భారత ప్రజలు ఇకనుండి కంఠముతో గర్జించారు. కుల, మత, భాష, ప్రాంతీయ తత్వాలు పోయి దేశంలో అపూర్వమైన ఐకమత్య నెలకొన్నది. సర్వ ప్రజానీకము మాతృదేశ రక్షణకు ముందుకు వచ్చారు.

అయితే ఇప్పుడు యుద్ధము లేదు గదా అనే భావముతో అప్రమత్తులుగా ఉండడం లేదు. చైనాను నమ్మడానికి వీలు లేదు. ఒకసారి నమ్మకద్రోహం చేసినవాడు మళ్ళీ చేయగలడు. అందుకు మనము సంసిద్ధంగా వుండాలి. చైనాయే గాదు ఏ దేశం దండయాత్రకు ఒడిగట్టినా దానిని త్రిప్పికొట్టడానికు మనము సమాయత్తం కావాలి.

దేశరక్షణ ఒక్క సైనికుడు మాత్రమే చేస్తారని భావించకండి. సేనలకు వెనుక ప్రజలంతా నిలబడి, ప్రతిరంగాన్ని అన్ని రంగాలలోను అధికముచేసినప్పుడే మనం శత్రుదాడిని విజయవంతంగా ప్రతిఘటించగలము."

శ్రీ సంజీవయ్య తమ ప్రసంగాలలో స్వరాజ్యానంతరం గత 15 సంవత్సరాలలో సాధించిన మహోన్నతమైన అభివృద్ధిని వివరించారు. దేశభక్తి ప్రబోధగీతాలను ఆలాపించి పాటలు, పద్యాలు పాడుతూ ఆనర్గళముగా సాగిన కాంగ్రెసు అధ్యక్షుల ఉపన్యాసపరంపరలు సభలకు హాజరైన వేలాది ప్రజాప్రాయాలపై చెరగని ముద్రవేశాయి.

రక్షణ వుత్పత్తిశాఖమంత్రి శ్రీ రఘురామయ్య కూడా తమ ప్రసంగాలలో దేశరక్షణ ఆవశ్యకతనుగురించి కరతలామలకముగా వివరించారు. చైనా దురాక్రమణను ఎదిరించడానికి 43 కోట్ల ప్రజలు సమాయత్తము కావాలని ఉద్బోధించారు. భారతపై చైనా దాడి ఆంతర్యాన్ని వివరించుతూ ప్రణాళికా ప్రగతి ప్రథమలో పరోగమిస్తున్న ఇండియాలో అనైక్యత, ఆశాంతితెచ్చి మన ఆర్థిక వ్యవస్థను అల్లకల్లోలము గావించాలని వారి దుర్బుద్ధి అని శ్రీ రఘురామయ్య చెప్పారు.

అయన ఇంకా ఇలా అన్నారు: "ఈ క్లిష్ట సమయంలో దేశంలోనున్న అనైక్యశక్తులను ఒకకంట కనిపెట్టి వుండాలి మీ వోట్లవలన అధికారంలోకివచ్చి కుంతత్వాన్ని ప్రదర్శించడము ద్రోహము. ఉద్యోగాలను ఒకే కులమువారికి బంధువులకు దఖలు చేసే అది ప్రజాస్వామ్యానికి ద్రోహము చేయడమే. వాడు నా మేనత్తకొడుకో, వీడు నాకు కాబోయే అల్లుడనో, లేక వీడు నాకుల మువాడనో ఉద్యోగాలు, అవకాశాలు మంత్రిపదవులు గూడా ఈయడము జరిగితే అది విద్రోహముకాదా? ఈ పరిస్థితులను ఉపేక్షించరాదు తక్షణమే అరికట్టాలి. ఆ సమయము ఆసన్నమైనది. అన్యాయాలు, అక్రమాలు జరుగుతూవుంటే మనము ఉదాసీనభావము నిర్లిప్తత వహించినవారా అది ప్రజాస్వామ్యానికే ప్రమాదకరము.

ఈ నాయకులు ఇద్దరు ప్రసంగించిన సభలలో కొన్నిచోటో గొట్టిపాటి బ్రహ్మయ్య, పెమ్మరాజు వెంకటరావు, వల్లూరి బసవరాజు ప్రభృతులుకూడా ప్రసంగించారు.

కాంగ్రెసు అధ్యక్షుల బృందము సదాశివపేట చేరగానే రహదారి బంగళాదగ్గర మెదకు జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ యం. బాగారెడ్డి, జిల్లాకలెక్టరు శ్రీ సి. ఎస్. శాస్త్రి, అనేక ప్రముఖ అధికారులు, అనధికారులు వీరికి స్వాగతమిచ్చారు. శ్రీ బాగారెడ్డి, శ్రీ సంజీవయ్యను, శ్రీ రఘురామయ్యను, శ్రీ బ్రహ్మయ్యను పుష్పమాలాలంకృతులు గావించారు.

స్థానికపౌరులు సమర్పించిన వందనాన్ని శ్రీ రఘురామయ్య స్వీకరించారు. అల్పాహారవిందు అనంతరము కాంగ్రెసు అధ్యక్షులను అలంకరించబడిన రెండెడ్లబండపై సదాశివపేట ఊరేగించారు. తప్పెటలు తాళాలు, నవ్వాయివాయిద్యాలతో, జయజయధ్వానాలతో ఊరేగింపుసాగింది. వేపచెట్టు ఎండను కూడా లెక్కచేయకుండా పురుషులు, స్త్రీలు, బాలబాలికలు, అతిపుత్సాహముతో ఊరేగింపులో పాల్గొన్నారు. ఊరేగింపు అనంతరము లక్ష్మీ టాకీస్‌లో బ్రహ్మాండమైన బహిరంగసభ జరిగింది. వాయకులకు వివిధ సంస్థలతరఫున పూలమాలలు సమర్పించారు.

ఆవ్వన సంఘాధ్యక్షులు శ్రీ బచ్చు వెంకటేశ్వరరావు కాంగ్రెసు అధ్యక్షులకి స్వాగతము పలికారు. శ్రీ జయరామరెడ్డి సన్మానపత్రము సమర్పించారు. పురపాలక సమితి అధ్యక్షులు కాచయ్యగారు రక్షణ వుత్పత్తి శాఖామంత్రి శ్రీ రఘురామయ్యకు పౌరసన్మాన పత్రము సమర్పించారు.

ఆసీమ్మట సంగారెడ్డిలో కాంగ్రెసు కార్యకర్తల సమావేశములో ప్రసంగించారు. శాసనసభ్యులు శ్రీ రామచంద్రారెడ్డి స్వాగతము చెప్పారు. జోగిపేటలో పంచాయతీ సమితి భవనానికి శ్రీ సంజీవయ్య శంకుస్థాపన గావించారు. సమితి అధ్యక్షులు శ్రీ లక్ష్మారెడ్డి, మునిసిపల్ అధ్యక్షులు శ్రీ లింగారెడ్డి ప్రభృతులు స్వాగతము చెప్పారు.

జోగిపేటనుండి మొదకువరకు దారిపొడుగునా కాంగ్రెసు అధ్యక్షులని కారును ఆనేకచోట్ల ఆపి అసంఖ్యాకముగా చేరిన ప్రజలు పూమాలలమధ్య జయజయ ధ్వానాలు చేశారు!

మెదకులో జరిగినసభకు శ్రీ వి. బి. రాజు అధ్యక్షత వహించారు.

అనేకసంస్థల తరఫున నాయకులకు పుష్పమాలలు వేశారు. జిల్లాకాంగ్రెసు కార్యదర్శి శ్రీ నరసింగరావు వందనాలు సమర్పించారు.

మీ దీక్ష మన దేశానికి రక్ష

రాధాకృష్ణన్‌కు కాబూల్ ప్రజల అఖండ స్వాగతం

భారత ఆఫ్‌గన్ స్నేహసుహృద్భావాలకు నిదర్శనమని షా అభివర్ణన

కాబూల్, మే 11:

రాష్ట్రపతి డాక్టరు రాధాకృష్ణన్ నేడిక్కడకు వచ్చిన సందర్భంలో ప్రజలు, అఫ్ఘాన్‌రాజు మహమ్మద్ జహీర్ షా వారికి బ్రహ్మాండమైన స్వాగతం భారత్ పట్ల అఫ్ఘాన్ అపార స్నేహసుహృద్భావాలకు అద్భుత చిహ్నమై నిలచింది.

రాష్ట్రపతిప్రభుత్వ లాంఛనాలతో కారులో పయనించిన మార్గానికిరువైపులా వేలకొలది ప్రజలు బారులుతీరి నిలబడి జయజయధ్వానాలు చేశారు. ఆమార్గంయావత్తు పతాకాలంకరణతో కళకళలాడింది. రాష్ట్రపతి ఛిల్డ్రెన్స్ పాలస్ ప్రాసాదానికి చేరేవరకు ప్రజలు చిన్న చిన్న పతాకాలుఊపి హర్షవినోదాలు చేశారు.

ఆనంతరం రాజగారితో ముచ్చటించేందుకై రాజప్రాసాదానికి రాష్ట్రపతి వెళ్ళినప్పుడు, పుష్పాంజలి ఘటించేందుకై నవ ఆఫ్ఘాన్ నిర్మాత మహమ్మద్ నాదిర్ షా సమాధికి వెళ్ళినప్పుడు ప్రజలు తండోప తండాలుగా చేరి భారత మేటినాయకునిపట్ల గౌరవాభిమానాలు ప్రకటించారు. నాదిర్ షా ఒక ద్రోహి తుపాకి కాల్పుకు గురియై తనువు చాలించారు.

రాజుతో రాధాకృష్ణన్ చర్చ: గోపాలరెడ్డి షోజరు

డాక్టర్ రాధాకృష్ణన్ నేటి సాయంకాలం అఫ్ఘాన్‌రాజుతో దాదాపు 40 నిమిషాలపేపు చర్చించారు. డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి రాష్ట్రపతి, కార్యదర్శి శ్రీ ఎస్. దత్, నిజాతీ వ్యవహారాలశాఖలో ప్రత్యేక కార్యదర్శి రాజేశ్వర దయాల్ హాజరైనారు.

అఫ్ఘానిస్తాన్‌లో కొనసాగించబడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్రపతి మెచ్చుకున్నారు. 1958 లో అఫ్ఘాన్‌రాజు వచ్చినప్పుడు కొన్ని నిర్మాణకార్యక్రమాలను తిలకించి వున్నారు. ఆయన వాటిగురించి తిరిగి ప్రస్తావించారు.

కాబూల్ విమానాశ్రయంలో ప్రసంగించినప్పుడు, రాష్ట్రపతి గౌరవార్థం రాజు ఇందుచేసినప్పుడు ఉభయుల భారత్-అఫ్ఘాన్ మైత్రీసంబంధాలుగురించి ప్రస్తావించారు.

కాబూలు నివసిస్తున్న భారతీయులు అధిక సంఖ్యగా విమానాశ్రయానికివచ్చి రాష్ట్రపతికి పుష్పమాలలువేశారు. అఫ్ఘాన్ బాలికలు డాక్టర్ రాధాకృష్ణన్‌కు పుష్పగుచ్చాలు సమర్పించారు. రాష్ట్రపతి న్యూఢిల్లీనుంచి యీదుగగటలు ప్రయాణం విమ్మట అఫ్ఘాన్ గడ్డపై కాలిడగానే ఆయన గౌరవార్థం శతఫిరంగులు పేల్చారు.

కాబూల్‌పత్రికలు రాధాకృష్ణన్ అఫ్ఘాన్ సందర్శనకు విశేషప్రాధాన్యమిచ్చి వార్తలు, చిత్రాలు ప్రచురించినవి, వారి జీవితచరిత్ర సాధనలు ప్రచురించినవి. భారత్, అఫ్ఘానిస్తాన్‌లు తటస్థవిధానల అనుసరించి ఆర్థికపునర్నిర్మాణ కృషిలో ఒకేమార్గం అనుసరించడాన్ని ప్రశంసించినవి.

రాష్ట్రపతి అధికారిహోదాలో నవరినాదంగా బయిరాకాపాటు అఫ్ఘానిస్తాన్‌లో వుంటారు. భారత రాష్ట్రపతిని అఫ్ఘాన్‌రాజు ఉభయ దేశాల స్నేహవృద్ధికాంక్షకు చిహ్నంగా వర్ణించారు. ప్రజాస్వామికపునాదులపై నవ జీవన నిర్మాణానికి అఫ్ఘాన్ ప్రజసాగిస్తున్న కృషిని రాధాకృష్ణన్ మెచ్చుకొన్నారు. నిరూపాశ్రయ స్వాగతోత్సవంలో అఫ్ఘాన్‌రాజ పర్వతాన్ భాషలో ప్రసంగించారు. రాష్ట్రపతి తమసూచనలో రవీంద్రనాథ టాగూర్ "కబూలీవాలా" కథకో అఫ్ఘాన్ల నున్నితత్వాదర్శాన్ని ఎలా చిత్రించిందీ వివరించారు.

మత్స్యపరిశ్రమాభివృద్ధికి మద్రాసు ప్రభుత్వం కృషి

రాయపురంవద్ద ఒక కొత్త పడవను మంత్రి మన్నాడియార్‌చే జలప్రవేశోత్సవం

మద్రాసు, మే 12: రాష్ట్రప్రభుత్వ మత్స్యపరిశ్రమాభివృద్ధిశాఖ వినియోగంకోసం కుమార్స్ ఇండస్ట్రియల్ ఎంటర్‌ప్రైజెస్ వారు నిర్మించిన ఒక ట్రైల్ ట్రాలర్‌కు (ఇంజన్ సహాయంతో నడిచే ఒకరకం పడవ) నేటి ఉదయం మత్స్యపరిశ్రమాభివృద్ధిశాఖ మంత్రి శ్రీ ఎస్. ఎస్. మన్నాడియార్ రాయపురంలో జలప్రవేశోత్సవం జరిపారు.

ఈ సందర్భంలో విద్యార్థులకు పలువురు పురప్రముఖులు పాల్గొన్నారు. కుమార్స్ ఇండస్ట్రియల్ ఎంటర్‌ప్రైజెస్ సంస్థ అధినేత శ్రీ సత్యేంద్రకుమార్ మంత్రికి ఎతికులకు స్వాగతం చెబుతూ, రాష్ట్రంలో యంత్రతాపోయంతో నడిచే పడవల నిర్మాణానికి తాముచేస్తున్న కృషిని వివరించారు. రాష్ట్ర, కేంద్రప్రభుత్వాల అవసరాలకు, ప్రైవేట్‌సంస్థల అవసరాలకు కూడా ఇవి ఎంతో ఉపయోగపడుతున్నాయనీ, గత సంవత్సరం తాము నిర్మించిన ఒక ప్రత్యేక పడవకు జలప్రవేశోత్సవం జరిపిన సందర్భంలో ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ దానిలో కనిపించిన పనితనాన్ని ప్రశంసించారన్నారు.

ఇప్పటి పొడవు డిజైన్ మత్స్యపరిశ్రమాభివృద్ధిశాఖచే రూపొందించబడిందనీ, ఆశాఖ ఇలాంటి పడవ సేకరించటం ఇదే మొదలనీ చెప్పారు.

ఈ పడవ పొడవు 32 అడుగులు. వాతావరణ పరిస్థితులు ఎలా ఉన్నా ఇది ప్రయాణం చేయగలుగుతుంది. 2 టన్నుల చేపలు 60 గంటలకుపైగా నిల్వచేసే దుకు ఇందులో వసతిఉంది. 56 అశ్వశక్తి కల ఇంజన్ అమర్చారు. 500 లిట్టర్ల డీజిల్‌నూనె నిల్వచేసే సదుపాయం ఉండటంచేత వికటాకిగా 75 గంటలకుపైగా ప్రయాణం చేయగలదు. ఈ పడవ నిర్మాణంలో వినియోగించిన వస్తువులన్నీ మనదేశంలో తయారైనవే. ఎవరూ కూడా మనవారే.

మంత్రి శ్రీ మన్నాడియార్ తమ ప్రసంగంలో మత్స్యపరిశ్రమాభివృద్ధికి ఇలాంటి పడవలు ఎంతో ప్రయోజనకరం కాగలవని చెబుతూ, కుమార్స్ ఇండస్ట్రియల్ ఎంటర్‌ప్రైజెస్ వారు చేస్తున్నసేవను ప్రశంసించారు.

సంస్థాపకులు శ్రీ కె. అప్పారావు వందన సమర్పణం చేశారు.

బ్రిటిష్ కార్మికపక్ష ప్రతినిధివర్గం రాక

బొంబాయి, మే 12: ముగ్గురు సభ్యులతోకూడిన బ్రిటిష్ ప్రతిపక్షకార్మికపార్టీ అధికార వ్యాపార ప్రతినిధివర్గం నేటిఉదయం లండన్ నుండి బొంబాయి చేరుకొన్నది. భారత ప్రభుత్వము వారి ఆహ్వానంపించింది. ఈ ప్రతినిధివర్గానికి శ్రీ జాన్ స్ట్రాచీ నాయకుడు. మిగతా యిద్దరు శ్రీ డగ్లస్ జాక్, శ్రీ జార్జి థామ్సన్. బొంబాయిలో కొద్దిసేపు ఆగినతర్వాత రు ఐ.సి.ఎస్. విస్కౌంటు విశ్రాంతిపై న్యూఢిల్లీకి వెళ్ళారు.

ఈ ప్రతినిధివర్గం పదిహేనురోజులపాటు భారత్, పాకిస్తాన్‌దేశాల్లో పర్యటించి ఉభయ దేశాల్లోని వ్యాపారవర్గాలు, అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలిస్తుంది. రెండుదేశాల్లోనూ చెరొక వారంరోజులు గడుపుతుంది.

బర్మింగ్‌హోమ్‌లో ఓటర్ల సమూదు రద్దీ

శాంతి ఒప్పందం అంతర పరిణామం

బర్మింగ్‌హోమ్, (అలబామా) మే 12: ఈ దక్షిణప్రాంత ఉక్కునగరంలో జాతివివక్షణను కొంత తొలగించేందుకై నీగ్రో, శ్వేత జాతినాయకుల మధ్య ఒప్పందం జరిగినమీదట ఓటర్ల సమూదు కార్యక్రమాన్ని ఉధృతంగా సాగించడానికి నీగ్రోనాయకులు కృషి ప్రారంభించారు.

వర్ణవివక్షణ నిర్మూలనానాయకుడు డాక్టర్ మార్టిన్‌లూథర్‌కింగ్ "ఆర్థిక శక్తిసంపన్నులతో జరిగిన ఈ ఒప్పందం ఘనవిజయం"గా అభివర్ణించారు.

ఈ ఒప్పందం ప్రకారం నగర ప్రధాన కేంద్రంలో బార్స్, టాయిలెట్స్ "చలికేంద్రాలలో జాతివివక్షణ వుండదు. కొన్ని ఉద్యోగాలలోని నీగ్రోలకు పై ఉద్యోగాలిస్తారు. ఇప్పటి ప్రదర్శనలలో అరెస్టులైన నీగ్రోలను విడుదలచేస్తారు. పరిపాలనలో సెట్‌కమిటీ ఏర్పాటుచేస్తాయి. 90రోజులలో ఈమార్పులు జరుగుతవి.

చైనా ప్రమాదాన్ని ఎదుర్కొనగలశక్తి దేశంలో ఒక్క కాంగ్రెసుపార్టీకే ఉంది

శ్రీ సంజీవయ్య ఉద్ఘాటన: కార్మికులు, కర్షకులు అంతా కాంగ్రెసును బలపర్చాలని విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, మే 11 :

కాంగ్రెస్ సంస్థతో సంఘర్షణలు వున్నా, సామ్యవాద సిద్ధాంతాన్ని, వ్యతిరేకించేవారికి దీనిలో స్థానము లేదనీ, నేటి పరిస్థితులలో దేశాన్ని రక్షించేది కాంగ్రెస్ తప్ప మరే పార్టీగాదనీ అందువల్ల కార్మికులు, కర్షకులు, మధ్యతరగతి ప్రజలు మున్నగువారు అంతా కాంగ్రెస్‌కు అండదండలుగా నిలబడవలసిందని నిన్న సాయంకాలం ప్రతాబ్ గిర్జీ కాలీలో జరిగిన బహిరంగసభలో కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య విజ్ఞప్తి చేశారు.

ప్రజలలో సహజముగా కలుగుతున్న పరిణామాలకు, పరివర్తనకు అనుగుణముగా కార్యక్రమాలను రూపొందించుకొని అమలు చేయలేకపోతే ప్రజలకు తీవ్రమైన ఆశాభంగము కలగడమేగాక కాంగ్రెసు సంస్థ బలహీనపడుతుందనీ, అందువల్ల దీనిని దృష్టిలో పెట్టుకొని వ్యవహరించవలసిందని కాంగ్రెసు వాదులను ఆయన హెచ్చరించారు.

నేటి అత్యవసర పరిస్థితులలో కార్మికులు, కర్షకులు, దేశ సంపదను పెంచడములో తమ బాధ్యతను గుర్తించవలసిందని ఆయన ఉద్బోధించారు.

సభకు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు.

అయుధ, సైనిక శక్తులను ప్రభుత్వము ఎంత అభివృద్ధిచేసినా దేశ రక్షణబాధ్యతను ప్రజాబలము లేకపోతే ప్రభుత్వము వహించలేదని, దేశాన్ని వాసము చేయాలని ప్రయత్నించే దేశములని దుష్ట శక్తులను నిర్మూలించాలని రక్షణ వుత్పత్తి శాఖమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య అన్నారు.

శ్రీ సంజీవయ్య సన్మానమునకు కృతజ్ఞత తెలుపుతూ ఇలా అన్నారు: "ఈరోజు ఈభాగ్యనగరములో అపూర్వమైన స్వాగతము జరిగింది. ఉదయం నుంచి పోటీదారులైన నవాటినిబట్టి పోలైన ప్రజాబాహుళ్యాన్ని బట్టిచూస్తే ప్రజావాహిని ప్రవహిస్తోందా అనిపిస్తోంది. ప్రజలలో వుత్సాహము, ఉత్తేజము ప్రస్ఫుటముగా కనిపిస్తున్నాయి. "ఏ సంజీవయ్యనో, రఘురామయ్యనో, కొండా లక్ష్మణబాపూజీనో వుత్సాహము కలిగిచినంతలో వచ్చేదికాదు ఇది. ఈ పరివర్తనకు అనుగుణముగా కార్యక్రమాలు అమలు చేయలేకపోతే ప్రజలకు ఆశాభంగము కలుగుతుంది. దేశానికి వుపద్రవము కలుగుతుంది."

దేశరక్షణలో ప్రజలబాధ్యతను వివరిస్తూ ఆయన ఇలా చెప్పారు: "దేశము నేడు ప్రమాదపరిస్థితిలో వున్నది. ప్రజాస్వామ్య విధానాన్ని పూర్తిగా నాశనముచేయాలని చైనా ప్రయత్నిస్తున్న తరుణములో మనము ఎంతటి త్యాగానికైనా సిద్ధంగావున్నామా అని పరిశీలించుకోవలసిన అవసరము వున్నది. దీనికన్న ముందు మన స్వతంత్ర జాతీయతకాన్ని నిలబెట్టుకోదలచుకున్నామా, దానికి నివాళము రాబోతుందా అని ఆలోచించండి. కాంగ్రెసువాళ్ళు ఎన్నో త్యాగాలుచేసి ప్రపంచములో ఎక్కడా కని, వినరీతిగా స్వాతంత్ర్యము తెచ్చారు. ప్రపంచ స్వతంత్ర సమరచరిత్ర గ్రంథములో మనపోరాటాన్ని స్వర్ణాక్షరాలతో లిఖించుకోవచ్చు. ఈ స్వాతంత్ర్యము కోసము ఎట్లాంటి త్యాగము దీక్ష చూపారో ఆలోచించండి. ఈనాడు ఆ కాంగ్రెసుపై అవాటి విశ్వాసము, దీక్ష, భక్తి చూపుతున్నారా? అలా చూపకపోవడానికి కారణము కాంగ్రెసు సిద్ధాంతాలు మారిపోవడమా? కాంగ్రెసుఅంటే పరిపూర్ణమైన, నిర్మలమైన ఆదర్శవంతముగా గుర్తించారుకాని స్వాతంత్ర్యము వచ్చినతరువాత సురాజ్యస్థాపనకు ప్రణాళికలు రూపొందించి వాటిని అమలుపరచి సర్వవిధాలా దేశాభివృద్ధికి కృషి చేస్తున్న సమయంలో, సామ్యవాద సమాజ నిర్మాణానికి ప్రయత్నము చేస్తున్న తరుణములో కాంగ్రెసును అవహేళన చేస్తున్నారు. 1952 ఎన్నికలు తరువాత ఖద్దరు వేసుకొని తిరగడము కష్టమైంది. ఈ పరిస్థితి ఎందువల్ల వచ్చిందో అంతా తెలుసుకోవాలి. కాంగ్రెసులో మార్పువిమీ రాలేదు. స్వరాజ్యానికి పూర్వము స్వాతంత్ర్య సముపార్జనమే దాని ధ్యేయం. నేటిలక్ష్యము దారిద్ర్య నిర్మూలన, సామ్యవాద నిర్మాణము. దేశములోనేగాక ప్రపంచములో శాంతి స్థాపనకు కృషి చేయడముకూడా మనకర్తవ్యము.

స్వాతంత్ర్యముసాధిన ఇతరదేశాల ప్రగతి భరతతో పోలిస్తే మనమే మెరుగు. కాంగ్రెసుతప్ప మరొక రాజకీయ పార్టీకి చోటులేదని గాంధీగారు, నెహ్రూ అనుకొని వుంటే అది నిమిషంపై జరిగి వుండేది. అలాకాక ఇతర పక్షాలు, వర్గ విభేదాలు లేకుండా వయోజనులందరికీ ఓటింగ్ హక్కు కాంగ్రెసునందన్న ఇచ్చింది. తరువాత మనము ప్రశాంతముగా ఎన్నికలను జరుపుకున్నాము. ఆలోచిస్తే నేడు మనము స్వతంత్రదేశములో నివసించడానికి అర్హులమే అనిపిస్తుంది."

కాంగ్రెసు సంస్థలోని సంఘర్షణలను ప్రస్తావించి శ్రీ సంజీవయ్య ఇలా అన్నారు: "దేశములోని తారతమ్యాలను తగ్గించే విధానమే సోషలిజం అని నాకు అనిపిస్తోంది. ఈతీరు తమభేదాలను తగ్గించడానికి పేదవారిపైగాక వ్యాపారస్థులపైనా, ధనికులపైనా పన్ను విధిస్తున్నాము. అప్పుడే ఈ సంఘర్షణ కలుగుతోంది. కాంగ్రెసునందన్న ఒక మహాసముద్రము వంటిది దీనిలో కృష్ణా, గోదావరి గంగా మొదలగు అనేక నదులు సముద్రము కలుస్తున్న రీతిగా కాంగ్రెసులో జమీందారులు, పేదలు నవాబులు ఎవరైనా ప్రవేశించవచ్చు. అందువల్లనే సంస్థలో ఘర్షణపస్తోంది. అయితే ఎట్లాంటివారున్నా సామ్యవాదస్థాపనసిద్ధాంతాన్ని వ్యతిరేకించేవారికి దీనిలో చోటులేదు. ఎన్నికలు కలిసి వాసము ప్రజలు ముచెడడు. పుణ్యదినము నాడు మనము సముద్రస్నానము చేస్తున్నాము. కాంగ్రెసులో కొంతమంది గుసగుసలు చెప్పుకో వచ్చు. ఇది సముద్రములో అలలుమాదిరిది. సముద్రతీరములో కూర్చొని సముద్రాన్ని చూస్తే ఎన్నిరెట్లాలు లేచినా, అన్నీ సముద్రములోనే అంతరిస్తాయి. చెలియలకట్టను దాటిరాదు. అదేవిధముగా కాంగ్రెసులో ఎన్ని గుసగుసలువచ్చినా బయటకురావు. వచ్చినా చెలియలకట్టనుదాటిరా పీలులేదని మనవి చేస్తున్నాను. ఈ గుసగుసలవల్ల తమకు లాభముకలుగుతుందని ఆశించే రాజకీయపార్టీల వారికి తీరని ఆశాభంగము కలుగుతుందని నొక్కి వక్కాణించారు.

సభకు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు.

ఆయుధ, సైనిక శక్తులను ప్రభుత్వము ఎంత అభివృద్ధిచేసినా దేశ రక్షణబాధ్యతను ప్రజాబలము లేకపోతే ప్రభుత్వము వహించలేదని, దేశాన్ని వాసము చేయాలని ప్రయత్నించే దేశములని దుష్ట శక్తులను నిర్మూలించాలని రక్షణ వుత్పత్తి శాఖమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య అన్నారు.

శ్రీ సంజీవయ్య సన్మానమునకు కృతజ్ఞత తెలుపుతూ ఇలా అన్నారు: "ఈరోజు ఈభాగ్యనగరములో అపూర్వమైన స్వాగతము జరిగింది. ఉదయంనుంచి పోటీదారులైన నవాటినిబట్టి పోలైన ప్రజాబాహుళ్యాన్ని బట్టిచూస్తే ప్రజావాహిని ప్రవహిస్తోందా అనిపిస్తోంది. ప్రజలలో వుత్సాహము, ఉత్తేజము ప్రస్ఫుటముగా కనిపిస్తున్నాయి. "ఏ సంజీవయ్యనో, రఘురామయ్యనో, కొండా లక్ష్మణబాపూజీనో వుత్సాహము కలిగిచినంతలో వచ్చేదికాదు ఇది. ఈ పరివర్తనకు అనుగుణముగా కార్యక్రమాలు అమలు చేయలేకపోతే ప్రజలకు ఆశాభంగము కలుగుతుంది. దేశానికి వుపద్రవము కలుగుతుంది."

దేశరక్షణలో ప్రజలబాధ్యతను వివరిస్తూ ఆయన ఇలా చెప్పారు: "దేశము నేడు ప్రమాదపరిస్థితిలో వున్నది. ప్రజాస్వామ్య విధానాన్ని పూర్తిగా నాశనముచేయాలని చైనా ప్రయత్నిస్తున్న తరుణములో మనము ఎంతటి త్యాగానికైనా సిద్ధంగావున్నామా అని పరిశీలించుకోవలసిన అవసరము వున్నది. దీనికన్న ముందు మన స్వతంత్ర జాతీయతకాన్ని నిలబెట్టుకోదలచుకున్నామా, దానికి నివాళము రాబోతుందా అని ఆలోచించండి. కాంగ్రెసువాళ్ళు ఎన్నో త్యాగాలుచేసి ప్రపంచములో ఎక్కడా కని, వినరీతిగా స్వాతంత్ర్యము తెచ్చారు. ప్రపంచ స్వతంత్ర సమరచరిత్ర గ్రంథములో మనపోరాటాన్ని స్వర్ణాక్షరాలతో లిఖించుకోవచ్చు. ఈ స్వాతంత్ర్యము కోసము ఎట్లాంటి త్యాగము దీక్ష చూపారో ఆలోచించండి. ఈనాడు ఆ కాంగ్రెసుపై అవాటి విశ్వాసము, దీక్ష, భక్తి చూపుతున్నారా? అలా చూపకపోవడానికి కారణము కాంగ్రెసు సిద్ధాంతాలు మారిపోవడమా? కాంగ్రెసుఅంటే పరిపూర్ణమైన, నిర్మలమైన ఆదర్శవంతముగా గుర్తించారుకాని స్వాతంత్ర్యము వచ్చినతరువాత సురాజ్యస్థాపనకు ప్రణాళికలు రూపొందించి వాటిని అమలుపరచి సర్వవిధాలా దేశాభివృద్ధికి కృషి చేస్తున్న సమయంలో, సామ్యవాద సమాజ నిర్మాణానికి ప్రయత్నము చేస్తున్న తరుణములో కాంగ్రెసును అవహేళన చేస్తున్నారు. 1952 ఎన్నికలు తరువాత ఖద్దరు వేసుకొని తిరగడము కష్టమైంది. ఈ పరిస్థితి ఎందువల్ల వచ్చిందో అంతా తెలుసుకోవాలి. కాంగ్రెసులో మార్పువిమీ రాలేదు. స్వరాజ్యానికి పూర్వము స్వాతంత్ర్య సముపార్జనమే దాని ధ్యేయం. నేటిలక్ష్యము దారిద్ర్య నిర్మూలన, సామ్యవాద నిర్మాణము. దేశములోనేగాక ప్రపంచములో శాంతి స్థాపనకు కృషి చేయడముకూడా మనకర్తవ్యము.

స్వాతంత్ర్యముసాధిన ఇతరదేశాల ప్రగతి భరతతో పోలిస్తే మనమే మెరుగు. కాంగ్రెసుతప్ప మరొక రాజకీయ పార్టీకి చోటులేదని గాంధీగారు, నెహ్రూ అనుకొని వుంటే అది నిమిషంపై జరిగి వుండేది. అలాకాక ఇతర పక్షాలు, వర్గ విభేదాలు లేకుండా వయోజనులందరికీ ఓటింగ్ హక్కు కాంగ్రెసునందన్న ఇచ్చింది. తరువాత మనము ప్రశాంతముగా ఎన్నికలను జరుపుకున్నాము. ఆలోచిస్తే నేడు మనము స్వతంత్రదేశములో నివసించడానికి అర్హులమే అనిపిస్తుంది."

కాంగ్రెసు సంస్థలోని సంఘర్షణలను ప్రస్తావించి శ్రీ సంజీవయ్య ఇలా అన్నారు: "దేశములోని తారతమ్యాలను తగ్గించే విధానమే సోషలిజం అని నాకు అనిపిస్తోంది. ఈతీరు తమభేదాలను తగ్గించడానికి పేదవారిపైగాక వ్యాపారస్థులపైనా, ధనికులపైనా పన్ను విధిస్తున్నాము. అప్పుడే ఈ సంఘర్షణ కలుగుతోంది. కాంగ్రెసునందన్న ఒక మహాసముద్రము వంటిది దీనిలో కృష్ణా, గోదావరి గంగా మొదలగు అనేక నదులు సముద్రము కలుస్తున్న రీతిగా కాంగ్రెసులో జమీందారులు, పేదలు నవాబులు ఎవరైనా ప్రవేశించవచ్చు. అందువల్లనే సంస్థలో ఘర్షణపస్తోంది. అయితే ఎట్లాంటివారున్నా సామ్యవాదస్థాపనసిద్ధాంతాన్ని వ్యతిరేకించేవారికి దీనిలో చోటులేదు. ఎన్నికలు కలిసి వాసము ప్రజలు ముచెడడు. పుణ్యదినము నాడు మనము సముద్రస్నానము చేస్తున్నాము. కాంగ్రెసులో కొంతమంది గుసగుసలు చెప్పుకో వచ్చు. ఇది సముద్రములో అలలుమాదిరిది. సముద్రతీరములో కూర్చొని సముద్రాన్ని చూస్తే ఎన్నిరెట్లాలు లేచినా, అన్నీ సముద్రములోనే అంతరిస్తాయి. చెలియలకట్టను దాటిరాదు. అదేవిధముగా కాంగ్రెసులో ఎన్ని గుసగుసలువచ్చినా బయటకురావు. వచ్చినా చెలియలకట్టనుదాటిరా పీలులేదని మనవి చేస్తున్నాను. ఈ గుసగుసలవల్ల తమకు లాభముకలుగుతుందని ఆశించే రాజకీయపార్టీల వారికి తీరని ఆశాభంగము కలుగుతుందని నొక్కి వక్కాణించారు.

కాంగ్రెసు సంస్థపట్ల ప్రజల విశ్వాసము అధికమైనది అంటూ కాంగ్రెసు అధ్యక్షుడు ఈ విధముగా అన్నారు: 'చైనా దాడివల్ల మన జాతిలో నవచైతన్యము, పట్టుదల, దీక్షకలిగింది. భారతజాతి నిద్రమేల్కొందా అనిపిస్తుంది. స్వాతంత్ర్యమున సంపాదించిన కాంగ్రెసు చైనా బెడదను వారించగలదని ప్రజలలో పరిపూర్ణమైన విశ్వాసము కలిగింది. ఆంధ్రప్రదేశ్‌లోను, ఇతర రాష్ట్రాలలోను జరిగిన ఉపఎన్నికల ఫలితాలే ఇందుకు నిదర్శనము. ఎంత పన్నుల భారాన్ని మోయవలసివచ్చినా, ఎక్కువ త్యాగాన్ని చేయాలని కోరుతున్నా దేశాన్ని ముందుకు తీసుకొని పోయేది కాంగ్రెసు అని ప్రజలు నమ్ముకున్నారు. దేశాన్ని మరొక రాజకీయ పార్టీముందుకు తీసుకొని పోతుందని చెప్పేవారు తప్పదోవ పట్టిస్తున్నారన్నమాట. చైనా దాడినిగురించి వివరించి వచ్చుపోవుతున్నప్పుడు పేదవారు సహితము ముందుకు వచ్చి శక్తిమించిన త్యాగాలు చూపుతున్నారు. ఈ చైనా మనదేశాన్ని మాత్రమేగాక ఆసియాలోని ఇతరరాజ్యాలను కబళించజూస్తోంది. ప్రపంచ అధినేతగా సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని చూస్తోంది. ఇది పెద్ద ప్రమాదము. ఈ తరుణములో మనదేశ సంపదను పెంపొందించుకోవాలి. ఇందులో కార్మికులు, కర్షకులపై గురుతరబాధ్యతవుంది. నేడు మన దేశములో న్యాయవాదాన్ని నిలబెట్టి పేదరికాన్ని తొలగించాలంటే కార్మిక, కర్షకులు కృషిచేసి దేశసంపదను పెంచాలి.

నేటి దేశరక్షణ పట్టుదల, దీక్షలకు దేశములోనే కొంతప్రమాదము కనిపిస్తోంది. కొంతమంది వ్యక్తిగత పార్టీ ప్రయోజనాలకోసము కొన్ని కార్యక్రమాలు జరుపుతున్నారు. దీనిని అంతా ఎదుర్కోవాలి. ఐకమత్యముగల దేశాన్ని చైనాయేగాదు ప్రపంచములో ఎవరుసరిచేయలేరు. మనలోని విభేదాలను అన్నింటినీ విస్మరించి శాంతా భారతీయులమనే అన్న భావముతో దేశాన్ని రక్షించుకోవాలని కోరుతున్నాను.

దేశానికి ప్రమాదము పోలేదు. ఇందుకు మనము ఇంకా ఎంతోత్యాగము చేయాలి. స్వాతంత్ర్య రక్షణకోసము ఎట్లాంటి త్యాగానికైనా సిద్ధముగా వుంటామని మీ ప్రతిజ్ఞ తీసుకుంటారని నమ్ముతున్నాను." అన్న హెచ్చరికతో శ్రీ సంజీవయ్య తమ ఉపన్యాసాన్ని ముగించారు.

శ్రీ కొత్త రఘురామయ్య తమప్రసంగములో ఇలా పేర్కొన్నారు: "ఈరోజు ఈ నగరములో జాతి, మత నిమక్షణ లేకుండా అబాలగోపాలం శ్రీ సంజీవయ్యను ఎల్లా ఆదరించారో అల్లాగే దేశము అంతా ఆయన ఎడ గౌరవము చూపారు. దీనివిబట్టి జాతి మత కుల నిమక్షత లేకుండా శ్రీ సంజీవయ్య పరిపాలన చేసినవాడన ఆశాజనకుడని స్పష్టమవుతున్నది. ఆయనలో అన్నిటికన్న ముఖ్యమైన గుణాలు దనదయాళుడు, దీనబంధువు."

దేశరక్షణలో ప్రజల బాధ్యతలను వివరిస్తూ ఆయన ఇలా అన్నారు: "ఒక పరిస్థితిలోనే దేశరక్షణ జరగాలనుకోవడము తప్పు. కొద్ది తుపాకులతో దేశాన్ని రక్షించుకోవడము జరిగేదికాదు. మొదట ప్రపంచయుద్ధము తరువాత ప్రపంచయుద్ధ పరిస్థితి వస్తోంది. ఏ దేశ ప్రజలలో నిర్వీర్యము వస్తుందో, ఐకమత్యము చెడిపోతుందో ఆ దేశానికి భవిష్యత్ లేదు, సైనికబలము దేశరక్షణకు ఎంత అవసరమో ప్రజాబలముకూడా అంత అవసరము. మనకు తగిన సైనిక శక్తిలేదని కొన్ని దుష్టశక్తులు ప్రచారము చేస్తున్నాయి. కాని అది సరికాదు. అయితే నియంతృత్వదేశాలలో మాదిరిగా ప్రజాస్వామ్య ప్రభుత్వాలు రహస్యంగా ఏమీచేసే వీలులేదు. ప్రజాస్వామ్యములోని విశిష్టత ఏమంటే ప్రజలు ఎప్పుడు మేల్కొంటారో, దేశరక్షణకు కంకణము కట్టుకోవాలని కృతనిశ్చయులవుతారో ఆనాడునియంతృత్వానికి నాశనమే హిట్లర్, నెపోలియన్ చరిత్రలు ఇదే రుజువు చేస్తున్నాయి. ప్రజాబలములేనిదే దేశాన్ని రక్షించడము ఎవరితరము గాదు. ప్రభుత్వము అయుధాలను తయారుచేస్తోంది. ఇది చాలదు. ప్రజలలో కులతత్వాన్ని రెచ్చగొట్టేవారికి దేశద్రోహులుగా గుర్తించాలి. ప్రజాస్వామ్యములో ప్రజలు ఎవరూ ఎల్లకాలము మౌనగించలేరు. దేశరక్షణకు అంతా నడుముకట్టాలి; త్యాగాలు చేయాలి.

'మనము మనదేశములో అన్ని విధాలా ప్రణాళికల బద్ధముగా అభివృద్ధిని సాధించడానికి కృషి చేస్తున్నాము. చైనాలో జీవ ప్రజాస్వామికానికి సౌకర్యము ఏమీలేదు. అక్కడ ప్రభుత్వము నిరంకుశ అధికారముతో ప్రజలను పశుప్రాయులుగా చేస్తోంది. ప్రజాస్వామ్యముద్వారా మనము సాధించిన అభివృద్ధిని సహించలేక మన ప్రతిష్ఠను నిర్మూలించాలని చైనా చూస్తోంది. రక్షణ భారాన్ని తుపాకులపైనే నెట్టి దేశములోపలవుండి ప్రజలను మోసగించడానికి చూస్తున్న దుష్టశక్తులను రూపుమాపండి.'

కాంగ్రెసు అధ్యక్షునికి 'విశాల హైదరాబాద్ నగరపౌరుల స్వాగతసమితి అధ్యక్షుడు శ్రీ కొండా లక్ష్మణబాపూజీ ఉర్దూలోను, సమితి ఉపాధ్యక్షుడు శ్రీ కె. ఎస్. నారాయణ తెలుగులోను స్వాగతపత్రాలు సమర్పించారు. శ్రీ దేవినుల్ భాగవతార్ స్వాగతగీతాలు పాడారు. నగరములోని వివిధ కార్మికసంస్థలు, అనేక సంఘాల తరపున శ్రీ సంజీవయ్యను పూలమాలలతో సత్కరించారు.

రాష్ట్రపతి కాబూల్ ప్రయాణం

న్యూఢిల్లీ, మే 11 : రాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ అఫ్ఘనిస్తాన్, ఇరాన్ దేశాల్లో 11 రోజుల అధికారపర్యటనకుగాను ఈ ఉదయం న్యూఢిల్లీనుంచి బయలుదేరి వెళ్ళే సమయంలో ఆయనకు అధికారలాంఛనాలతో వీడ్కోలు ఇవ్వబడ్డది. కేంద్ర సమాచార బ్రాడ్‌కాస్టింగ్‌శాఖ మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి గూడా రాష్ట్రపతివెంట వెళ్ళారు.

రాష్ట్రపతి, భారత విమానదళానికి చెందిన చైకోట్‌లోకి ఎక్కేటప్పుడు, ఆయనకు వందన పురస్సరంగ 31 తుపాకులు పేల్చబడ్డాయి.

అంతకుముందాయన త్రివిధదళాల గౌరవ వందనాన్ని తిలకించారు.

ఆఫ్ఘనిస్తాన్‌లో అయిదురోజులు గడిపిన తరువాత రాష్ట్రపతి, సపరివారంగా ఇరాన్‌కు తరలిపోతారు.

ఈ రెండుదేశాల ఆహ్వానాలు చాలాకాలంగా అట్లాగే ఉన్నాయి. రాష్ట్రపతి పదవి స్వీకరించిన తరువాత మొదటి సంవత్సరమంతా రాష్ట్రాలను దర్శిస్తూ గడపాలని ఆయన నిర్ణయించుకున్నారు.

పాదువు దృష్ట్యా, రాష్ట్రపతి తన పరివారాన్ని తగ్గించుకున్నారు. తనకు తమ పరివారంలోని ప్రతి ఒక్కరికీ రు 210 విలువగల విదేశీద్రవ్యాన్ని మాత్రమే తీసుకొనిపోవటానికి ఆయన అనుమతించారు.

రాష్ట్రపతి పర్యటనపై ఆకాశవాణి ప్రసారాలు

న్యూఢిల్లీ, మే 11: ఆఫ్ఘనిస్తాన్, ఇరాక్‌లో రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ పర్యటన విశేషాలను ప్రసారంచేయటానికి ఆకాశవాణి ప్రత్యేకఏర్పాట్లుచేసింది. ఈ పర్యటన వివరాలను వివేదించటానికి ఆకాశవాణి విలేకరి ఒకరు సంపబడ్డారు.

మే 20 న తప్ప, మే 11 నుంచి 21 వరకు ప్రతిరోజు సాయంత్రము రాష్ట్రపతి పర్యటనవార్తలు ప్రసారంచేయబడతాయి. మే 11,16, 18 తేదీల్లో మామూలుగా చదివే ఆంగ్లవార్తలను మరో అయిదునిముషాల సేపు పొడిగిస్తారు.

ఈపర్యటనగురించి ప్రత్యేక వార్తలను యితరతేదీలలో రాత్రి 8-45 నిముషాలకు వినవచ్చు.

ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి నియామకం రద్దుచేయాలని అ. భా. కాంగ్రెసుసంఘం ఆదేశం

హైదరాబాద్, మే 11 : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘ కార్యదర్శి శ్రీ కోట పున్నయ్య నియామకము నిబంధనలకు వ్యతిరేకము గనుక నియామకాన్ని రద్దుచేయమని అఖిలభారత కాంగ్రెసు కార్యాలయమువారు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులకు కోరినారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సర్వసభ్య సమావేశము జరిగినప్పుడు కార్యవర్గములోని ఖాళీకి సభ్యుని చేసుకునే అధికారము ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులకి ఇవ్వడము తప్పు అని శ్రీ వెంకటేశ్వరరావు చేసిన సూచనను అఖిలభారత కాంగ్రెసు ఆమోదించి శ్రీ కోట పున్నయ్యను కార్యవర్గ సభ్యునిగా ప్రదేశ్‌కాంగ్రెసు అధ్యక్షులు నియమించినది క్రమవిరుద్ధమని నిర్ణయించారు.

అదీగాక యం. సి. అయినవారు ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శిగా వుండరాదు గనుక వారిని ఎదవినుండి తొలగిస్తూ తిరుగు టపాలో తెలియజేయమని నిదిగా అఖిలభారత కాంగ్రెసువారు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులను కోరినారు.

ప్రపంచంలో భారతాన్ను కించపరచటమే చైనా లక్ష్యం

ప్రధాని వివరణ: యుద్ధం నిల్పినా ప్రమాదం పోలేదని ప్రజలకు హెచ్చరిక

అహమ్మదాబాద్, మే 10: సరిహద్దులలో పోరాటం నిల్చిపోయినా, చైనీయులవల్ల ప్రమాదం అంతం కాలేదనీ, అది కొన్ని సంవత్సరాల పాటు ఉండవచ్చుననీ ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ నేడు హెచ్చరిక చేశారు.

శ్రీ నెహ్రూ నేటి ఉదయం ఇక్కడ రెండులక్షలమందికి పైగా హాజరైన ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ, ఈ ప్రమాదాన్ని ఎదుర్కొనేందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండి సంసిద్ధంకావాలనీ, భారతదేశానికి వ్యతిరేకంగా చైనాచేస్తున్న దుష్ప్రచారాన్ని ఒకకంట కనిపెట్టాలనీ సూచించారు.

చైనానాయకులు ఎప్పుడూ యుద్ధాన్ని మనస్సులో ఉంచుకునే ఆలోచిస్తారనీ, వారికి మరికొంత బలం ఉన్నట్లయితే ప్రపంచంలో ఏమిచేసేనారో ఎవరికీ తెలియదని శ్రీ నెహ్రూ అన్నారు. భారతదేశానికేకాక, యావత్ ఆసియా ఖండానికి చైనావల్ల ప్రమాదం ఏర్పడింది.

అంతేకాక తమకు మిత్రులైన సోవియట్ యూనియన్‌తోకూడా యుద్ధం-శాంతి అన్న ప్రధానసమస్యపైన చైనానాయకులకు నిశితమైన అభిప్రాయభేదాలుకలవని ప్రధానమంత్రి తెలియజేశారు. అయితే భారత రష్యాదేశాలు స్నేహంగాఉంటూ పెక్కురంగాలలో సహకరిస్తున్నాయన్నారు. నేటి ఉదయం తాము శంకుస్థాపనచేసిన కోయలినూనె శుద్ధికర్మాగార నిర్మాణమే ఈ మైత్రి సహకారభావాలకు నిదర్శనమని చెప్పారు.

భారతదేశంమీద పెట్టుబడండయాత్ర జరపటంలో చైనానాయకుల ఆలోచనల తీరు తెన్నులను వివరిస్తూ ప్రధానమంత్రి ఇలా అన్నారు. "ఢిల్లీలో లడక్‌లోనో ఏదోకొద్ది భూభాగం సంపాదించాలన్న ఉద్దేశ్యంతో వారి దండయాత్ర ప్రారంభించారని నేను అనుకోను. కొంత భూమిని ఆక్రమించినమాట నిజమే కాని, ఆ విషయమై ఆలోచిస్తే, వారి ఉద్దేశ్యం చెదురుకా భూమి సంపాదించటం కాదని తోస్తుంది. మనం పురోగమించి, బలపడటం, ప్రపంచంలో పేరు ప్రఖ్యాతులు సంపాదించుకోవటం వారికి ఇష్టంలేదు. ప్రపంచంలో తునకను కించపరచి, ఆసియాలో తామే అధికులుకావాలని వారికోరిక ఈకోరిక నెరవేర్చుకునేయత్నంలో కొంత భూమి లభిస్తే, తీసుకొనటానికి వారికి అభ్యంతరంలేదు. కనుక ఈ సంఘర్షణ, సిద్ధాంతాల మధ్య సంఘర్షణ చైనీయులు మన సిద్ధాంతాలమీద దాడిజరిపారు. దీనిని మనం కృతనిశ్చయంతో ఎదుర్కోవాలి. చైనీయులకు వెంచి భారతదేశం తన సిద్ధాంతాలను, జీవితవిధానాన్ని విడనాడదు."

చైనా నాయకులు ప్రపంచ ప్రజలను ఆపాపాలు కలిగించ దూకిచేస్తున్న ప్రయత్నాలను ప్రస్తావించి శ్రీ నెహ్రూ ఇలా అన్నారు: "మనలనుగూర్చి చైనీయులు ప్రపంచంలో చేస్తున్న తప్పుడు ప్రచారం నాకు ఆశ్చర్యం కలిగిస్తోంది. తాము పరమ శాంతియూర్తులమని, భారతదేశమే తమమీద దాడిచేసిందనీ నమ్మించడానికి వారు ప్రయత్నిస్తున్నారు." నిష్కారణంగా చైనా మీద దాడిచేసి, యుద్ధం ప్రారంభించడానికి మనమేమైనా ఉన్మాదులమా? అని ప్రధానమంత్రి ప్రశ్నించారు.

ఏది ఎట్లా ఉన్నా తమదేశంమీద దాడి జరిగినప్పుడు, చైనీయులను ఎదుర్కొని, భారత భూభాగంనుంచి వారిని గెంటివేయటం తమ విధిగా భారతీయులు భావించారని స్పష్టమైందన్నారు.

కొలంబో సమావేశం ప్రతిపాదనల సంగతి ప్రస్తావించి శ్రీ నెహ్రూ ఇలా అన్నారు: "ప్రస్తుతపరిస్థితి ఏమిటి? ఉభయదేశాల "ప్రతినిధులు సమావేశమై వివిధ సమస్యలను గూర్చి చర్చించుకునేందుకు తగిన వాతావరణం సృష్టించే నిమిత్తం కొలంబో రాజ్యాలు కొన్ని ప్రతిపాదనలు చేశాయి. ఈదేశాల నాయకులు మొదట పెకింగ్ వెళ్ళినప్పుడు, ఆ ప్రతిపాదనలను తాము సూత్రప్రాయంగా అంగీకరిస్తున్నట్లు చైనా నాయకులు నాకు చెప్పారు. ఇది ముక్కుకు సూటి అయిన ప్రకటన కాకపోవటంచేత ఇందులో ఏదో మర్మము ఉన్నదని మేము అనుకున్నాం. కొలంబో రాజ్యాల వాయకులు ఆ తరువాత భారతదేశంవచ్చి, తమ ప్రతిపాదనలకు వివరణలు ఇచ్చారు. మేము వాటిని పూర్తిగా ఆమోదించాం. ఆ మీదట చైనీయులు ఈ ప్రతిపాదనలను ఆమోదించనట్లు మాకు అనిపించింది. ఎందుకు ఆమోదించలేదో నాకు తెలియదు. మనలను ఏదో విధంగా ఇరకాటంలో పెట్టటమే వారి ఉద్దేశ్యమని నేను అనుకుంటున్నాను. ఏమైతేనేమి కొలంబో ప్రతిపాదనలను ఆమోదించడంలేదు" "కొలంబో ప్రతిపాదనలను చైనా ఆమోదిస్తే తప్ప ఉభయ దేశాల మధ్య సమాలోచనలు జరిగే అవకాశంలేదని మేము స్పష్టం చేశాం" అని గూడా ఆయన అన్నారు.

ఖైదీల విడుదల

చైనీయులచే ఎనిమిదవ జట్టు సిబ్బంది అప్పగింత

న్యూఢిల్లీ, మే 10 : సిఫోలోని కామెంగ్ విభాగంలో బూమ్లావద్ద చైనీయులు నేటి ఉదయం 450 మంది భారతీయ యుద్ధ ఖైదీలు గల ఎనిమిదవజట్టును భారత రెడ్ క్రాస్ సంస్థ ప్రతినిధులకు అప్పగించినట్లు ఇక్కడకు అందిన సమాచారం తెల్పుతున్నది.

స్వదేశానికి పంపబడిన సిబ్బందిలో పెక్కుమంది సిఖ్ సైనిక దళాలకు చెందినవారు. వీరిలో 32 మంది గాయపడినవారు, వ్యాధిగ్రస్తులు ఉన్నారు. ఒక సైనికుని భౌతిక దేహాన్నికూడా చైనీయులు అప్పగించారు.

టూటింగ్‌కు 20 మైళ్ళ ఉత్తరానగల కెపాంగ్‌లావద్ద ఈ 17 వ లేదీన చైనీయులు నలుగురు భారతీయయుద్ధ ఖైదీలను అప్పగిస్తారనీ, వీరిలో ఇద్దరు గాయపడినవారు, వ్యాధిగ్రస్తులుకలరనీ, విదేశీ వ్యవహారాలశాఖ ప్రతినిధి ఒకరు నేడు చెప్పారు.

ట్రాంక్విబార్ మే 9: అక్కారు పంచాయతీ సీట సన్నయి సభకానికి తంజపూరు కలక్టరు నేడు ప్రారంభోత్సవం చేశారు.

ఆరబ్ రాజకీయాలపై నాసర్

ప్రజలకు కష్టం లేకుండా నిర్బంధపోషణ చట్టం అమలు

రాజ్యసభలో మంత్రి భగత్ హామీ: బిల్లుకు సభ ఆమోదం: నిరవధికంగా వాయిదా

న్యూఢిల్లీ, మే 11: నిర్బంధ పోషణ పథకం బిల్లును రాజ్యసభ నేడు ఆమోదించి ఆ తరువాత నిరవధికంగా వాయిదా పడ్డది. రాజ్యాంగ రీత్యా నేమి, తదితర కారణాల చేనేమి యీ బిల్లు న్యాయ విరుద్ధమని ప్రతిపక్షాలవారు గట్టిగా విమర్శించారు.

ప్రతిపక్షవర్గాల సభ్యులంతా ఆట్టా ఉంచి స్వతంత్రుడు కాంగ్రెస్ సభ్యుడు శ్రీ పి. యన్. సప్రూ, రాజ్యాంగరీత్యా ఈ బిల్లు చెల్లుబడిని గురించివ్యక్తం చేసిన అభిప్రాయాన్ని వ్యతిరేకించారు. అపరిమితమైన మానసిక సంకోచాలతోను ఆంతరాత్మ తీర్పుకు వ్యతిరేకంగాను తాని బిల్లును బలపరుస్తున్నానని ఆయన చెప్పారు.

ఈ బిల్లును సుప్రీంకోర్టుకు నివేదించాలన్న సూచనను అర్థికశాఖ ఉపమంత్రి శ్రీ బి. ఆర్. భగత్ తిరస్కరించారు. బిల్లు రాజ్యాంగముయొక్క పరిమితులకులోబడి ఉన్నదనీ, అటార్నీ జనరల్ సలహాకు ప్రభుత్వం అంటిపెట్టుకొని ఉంటుందనీ మంత్రి చెప్పారు. ఈ బిల్లు ప్రజలను అణగార్చి పోషిస్తుట్లు ఉన్నదన్న శ్రీ భూపేశ్‌గుప్తా, (కమ్యూ), శ్రీ రవ్యాభాయ్ పటేల్ (స్వ) లు వాదాన్ని శ్రీ భగత్ త్రోసిపేశారు. రక్షణ అభివృద్ధి అవసరాల భారాన్ని అన్ని వర్గాల మధ్య వీలైనంతవరకు సమంగా పంపిణీ చేయటానికి ప్రభుత్వం యత్నించిందన్నారు.

ఈ బిల్లును కింద చట్టం చేయవలసిన ఈ పథకాన్ని ప్రభుత్వం వీలైనంత సులభం చేస్తుందనీ దాని ఆచరణలో ఎలాంటి కష్టాలకు లోనుకాకుండా సమన్వయ చర్యలు తీసుకుంటుందనీ ఆయన హామీ ఇచ్చారు.

డబ్బు డిపాజిట్ చేసేవారికి నాలుగు శాతం బదులు ఆరు శాతం వడ్డీ ఇవ్వాలన్న సూచనను శ్రీ భగత్ త్రోసిపుచ్చారు. ఈ సూచనను గనుక ఆమోదిస్తే దేశం యొక్క వడ్డీ స్వరూపమే దెబ్బ తినిపోగలదన్నారు.

లోక్ సభ ఆమోదించిన ఈ బిల్లును రాజ్య సభ నేడు ఆమోదించింది. కొద్దిమంది ప్రతిపక్ష సభ్యులు మాత్రం దీనికి అసమ్మతి తెలిపారు.

ఉదయం వరకు జరిగేటప్పుడు శ్రీ భూపేష్ గుప్తా, బిల్లు పరిశీలనకు, రాజ్యాంగ సంబంధమైన అభ్యంతరాలు లేవనెత్తారు. అయితే అధ్యక్షుడు డా. జకీర్‌హుసేన్ కల్పించుకొని బిల్లు నష్టదాయకమని భావించేవారు కోర్టుకు పోవచ్చునని, అది రాజ్యాంగవిహితమైనదికాదు దీ ఆఖరుకక్కడ నిర్ణయింపబడుతుందనీ తీర్పు చెప్పారు.

చివరలో ప్రసిద్ధ మాట్లాడుతూ బిల్లు అమానుషమైనదనీ క్షీదనర్హాలు విధిగా అప్పులు చేయటానికి దారితీస్తుందనీ వాదించారు.

భరించలేని వర్గాలమీద ఈ బిల్లు అపరిమితమైన భారాన్ని వేస్తుందని పేర్కొంటూ యుక్తులు దమ్యాయ్-పటేల్ (స్వతంత్ర) అర్. యస్. ఖండేవర్ (పిఎస్‌పి) వి. పి. కోర్టి (జనసంఘ్), పి. యల్. కుటేర్ (సోషలిస్ట్), బి. డి. ఖోబర్‌గడే(రిపబ్లికన్) శ్రీ వెంకటప్ప (ఇండిపెండెంట్) విమర్శించారు. దేశంలో ఇప్పుడేర్పడిన ప్రత్యేకపరిస్థితి దృష్ట్యా, ప్రజల్లో ప్రతిపక్షంవారు త్యాగం చేయవలసివున్నదని శ్రీ విజేసింగ్ (కా) సూచించారు.

ఇల్మినైట్‌తో ఉక్కుపరిశ్రమ

సుబ్రహ్మణ్యం ప్రకటన

త్రివేండ్రం, మే 11: ఇల్మినైట్ ఇసుకను వినియోగించి కేరళలో ఉక్కుపరిశ్రమను ప్రారంభించగల చక్కని అవకాశాలు ఉన్నాయని నేడిక్కడ కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల మంత్రి, శ్రీ సి. సుబ్రమణ్యం ఎన్నికలంకు బయల్దేరేముందు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ వెల్లడించారు.

ప్రభుత్వం నడిపే పరిశ్రమలను జాయింటు స్టాకు కంపెనీలుగా మార్చాలనే సిఫార్సు విషయమై ప్రస్తావించగా వారు తాము ప్రభుత్వరంగానికే ప్రాధాన్యత నిస్తామన్నారు. అయితే ప్రభుత్వరంగంలో పరిశ్రమను సక్రమంగా నిర్వహించటంలో ఏవైనా చిక్కులు ఎదురైతే ఆ పరిశ్రమను ప్రయివేటు రంగంలో నిర్వహించే విధంగా మార్పు చేస్తామని వారు హామీ ఇచ్చారు.

ఫరూఖాబాద్ ఉపఎన్నిక

వోటర్లకు నెహ్రూ విజ్ఞప్తి

లక్నో, మే 11 ఉపన్నికలో డా. బి. వి. కేస్కార్‌ను గెలిపించి కాంగ్రెసు ఆశయాలను బలపరచవలసిందిగా ప్రధాని శ్రీ నెహ్రూ ఫరూఖాబాదు లోక్‌సభ నియోజకవర్గం వోటర్లకు విజ్ఞప్తి చేశారు.

ఫరూఖాబాదునియోజకవర్గంనుండికాంగ్రెసు అభ్యర్థిగా పోటీచేస్తున్న డా. బాలకృష్ణ కేస్కార్ గతంలో లోక్‌సభలో ఉపయుక్తమైన సేవచేశారని ప్రధాని తెల్పారు. వోటర్లు వారిని గెలవనిస్తే కాంగ్రెసు సిద్ధాంతాలను బలపరిచినవారు లోక్‌సభకు తమ ప్రతినిధిగా సమర్థుడైన వ్యక్తిని ఎన్నుకున్నవారుకాగలరని ప్రధాని విన్నవించారు.

న్యూఢిల్లీ, మే 11: గుజరాత్‌లో రెండు రోజులు పర్యటించి ప్రధాని శ్రీ నెహ్రూ నేటి సాయంత్రం ఢిల్లీ చేరుకున్నారు.

లావోస్ పరిస్థితి

అంతరుద్ధానికి సిద్ధంగా ఉన్నట్లు ఫౌమా హెచ్చరిక

వియాంతియేన్, మే 10: లావోస్‌లో తిరిగి అంతర్యుద్ధం ప్రారంభమయ్యే ప్రమాదం ఏర్పడుతున్నట్లు ప్రధాని శ్రీ సువన్నఫౌమా నేడు హెచ్చరించారు.

జెకె జాతీయదినం సందర్భంలో జరిగిన విందులో మాట్లాడుతూ ఆట్టా అంతర్యుద్ధమేవస్తే లావోస్ నాశనమై పోవడమే గాక, ప్రపంచానికిగూడా ఘోరమైన ప్రమాదం వాటిల్లుతుందనిగూడా ఆయన హెచ్చరించారు;

జార్స్ మైదానంలో యుద్ధవిరమణను గూర్చిన మంతనాలను ఖాంగ్ ఖేలో గాక లువాంగ్ ప్రవాంగ్‌లో జరుపుదామని శ్రీ ఫౌమా చేసిన సూచనను సోథెట్‌లావో వాయకుడు శ్రీ సోఫన్నువాంగ్ తిరస్కరించారు. ఈ తిరస్కారంలో తటస్థవర్గం, కమ్యూనిస్టు వర్గాలమధ్య మంతనాలు పూర్తిగా బెడిసి పోయినట్లేనని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

1962 జనివా ఒప్పందం అమలుజరిగేట్లు మాడటమే తనలక్ష్యమని చైనాప్రధాని శ్రీ చౌఎన్‌లై లావోస్ ప్రధానికి ఒకఉత్తరం వ్రాసినట్లు నవచైనా వార్తాసంస్థ ప్రకటించింది.

లావోస్ పరిస్థితినిగూర్చి రష్యా తయారు చేసిన ప్రకటనతో బ్రిటన్ విక్షోభించలేకపోయిందని మాస్కోనుంచి వచ్చిన వార్తలవల్ల తెలుస్తున్నది. ఈ ప్రకటనలో రష్యా లావోస్‌ని దక్షిణ వక్షీయులపై కొన్ని విసుర్లు విసిరింది. ఆపక్షం లావోస్‌లో ప్రభుత్వ వ్యవస్థలపై ఆధిపత్యాన్ని సంపాయించినట్లు ఆరోపిస్తున్నది. వియాంతియేన్ రక్షణకుముదు చర్యలు తీసుకోవాలని, మిత్రదేశ పోలీసుబలాన్ని నిర్మించి లావోస్ రాజధాని రక్షణను వారికి అప్పగించాలని, రష్యా సూచిస్తున్నది. అంతేగాక అంతర్జాతీయ పర్యవేక్షకులలో భారత్, కెనడా ప్రతినిధులు జార్స్ మైదానాని పోవడాన్నిగురించి గూడా రష్యా ఆందోళనవ్యక్తం చేసింది.

ఈ వ్యవహారంలో బ్రిటన్‌యొక్క వైఖరి ఏమిటో వివరిస్తూ బ్రిటిష్ ప్రభుత్వం ఒక ప్రకటనను జారీచేసింది. జార్స్ మైదానంలో పోరాటం పెరిగిపోకుండా అంతర్జాతీయ పర్యవేక్షకసంఘాన్ని వినియోగించాలనీ, ఇందుకు ఆ సంఘంలోని పోలండు ప్రతినిధి, లావోస్‌లోని కమ్యూనిస్టు అనుకూలవర్గీయులు అడ్డుపడటం ఆందోళన కల్గిస్తున్నదని ఈ ప్రకటనలో బ్రిటన్ పేర్కొన్నది.

లావోస్ వ్యవహారంపై బ్రిటిష్ విదేశాంగ మంత్రి లార్డ్ హోం, రష్యా విదేశాంగమంత్రి శ్రీ గ్రోమికోలమధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలు గూడా ప్రకటించబడినాయి.

కాంగో పోలీసులు 200 మంది హెచ్చువేతనాలు కోరుతూ తిరుగుబాటు చేసినప్పుడు, సైన్యాధిపతి జనరల్ ముబుటూ నాయకత్వాన సైనికులు ముందుకువచ్చి పోలీసు తిరుగుబాటును అణచివేశారు. కొందరు సైనికులుకలసి తిరుగుబాటుచేసిన ఒక పోలీసును ఎత్తుకు వెళ్ళడాన్ని ఈ చిత్రంలో చూడవచ్చు. —యు. పి. ఐ.]

పశ్చిమగోదావరిజిల్లాలో రెండవ పంటకు నీటిసప్లయి

కొత్తవిధానంముందుగానే నిర్ణయిస్తున్నట్లు

మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ప్రకటన

(స్వకీయ విలేఖరి)

ఏలూరు, మే 10: పశ్చిమ గోదావరి జిల్లాలో లోకల్ జేషన్ విషయంలో వచ్చే రెండవపంట తరువాతికి పూర్తిగా తుదినిర్ణయాలు చేయడానికి ప్రభుత్వం నిశ్చయించిందని ఇరిగేషన్‌మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి ఇక్కడ చెప్పారు.

ఇలా చేయడంలో ప్రభుత్వం 5 లేక 6 నేల ఎకరాల రెండవపంట నీరు ఎవరికీ ఇవ్వక, తన అధీనంలో ఉంచుకుంటూ, ప్రతి సంవత్సరమూ ఈ డెల్టాలో ఎక్కడనైనా ప్రకృతి వైపరీత్యంవలన మొదటిపంట నష్టపోయిన ప్రాంతాలకు రెండవపంటయిచ్చే నిర్ణయాలు చేస్తుంది అనికూడా అన్నారు.

గోదావరిపై రహదారి వంతెన

గోదావరిపై బరాజ్ నిర్మాణం వెంటనే ప్రారంభించడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందనీ వచ్చే డిసెంబరులోనే ప్రారంభించి, 3 సంవత్సరాలలో పూర్తిచేస్తుందనీ,బరాజ్‌తో పాటు రహదారి వంతెనకూడా కృష్ణకువలెనే నిర్మించే విషయం ప్రభుత్వం పరిశీలిస్తోందనీ, మంత్రి ఏ. సి. సుబ్బారెడ్డి అన్నారు.

ఈబరాజ్ ప్రజలిచ్చినరుణంతో నే నిర్మించబడుతుందనీ యిదివరలోనే అన్నారు. ఈరుణం ప్రజలవద్ద వసూలుచేసేందుకు కూడా ప్రభుత ఏర్పాట్లు చేస్తోంది. ఈ ఏర్పాట్లవలన ప్రజల సులభంగానే రుణం చెల్లించడానికి వీలు కల్గుతుందని అన్నారు.

అంకలేశ్వర్ అభివృద్ధి

5½ కోట్ల పెట్టుబడి: 70 బావుల త్రవ్వకం

అంకలేశ్వర్, మే 11: ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ, గవర్నరు, ఇంధనమంత్రి శ్రీ మాలవీయతో సహా ఇక్కడకువచ్చిన సందర్భంలో ఇక్కడి నూనెగనుల అధికారులు తాము సాధించిన అభివృద్ధిని గురించి ఆయన వివరించి చెప్పారు.

ఈ నూనె గనులమీద ఇంతవరకు 5½ కోట్ల రూపాయలు ఖర్చయినాయనీ 70 బావులు త్రవ్వకం పూర్తి అయినదనీ, ఇంకో 60 బావులను త్రవ్వడానికి కార్యక్రమం వున్నదని చెప్పారు.

ఇక్కడ 2 గంటలపాటు గడిపి శ్రీ నెహ్రూ తిరిగి అహ్మదాబాదుకు బయలుదేరి వెళ్లారు.

ఈ సందర్భంలో ఇక్కడ జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ, ఈ నూనెగనులవల్ల గుజరాత్‌కు గూడా మేలు జరుగుతున్నదనీ, అఖిలభారతదేశానికి మేలు జరుగుతున్నదనీ, దేశంయొక్క ఆర్థికాభివృద్ధికీ, రక్షణకుపకరిస్తుందనీ నూనె గనుల ముఖ్యమంత్రి ప్రధానమంత్రి వివరించారు. ఒక మిత్రరాజ్యం సహాయంతో యువ ఇంజనీర్లవ భారత సాంకేతికులు ఇక్కడ గట్టిగా పనిచేస్తున్నందుకు శ్రీ నెహ్రూ వారిని అభినందించారు.

రాజ్యసభలో బోస్ నివేదికపై చర్చ

వచ్చే సమావేశం వరకు వాయిదా

న్యూఢిల్లీ, మే 11: వివియన్‌బోస్ నివేదికపై రాజ్యసభలో చర్చ వచ్చేసమావేశం దాకా వాయిదాపడింది. ఆ నివేదికపై చర్చకు వ్యవధి లేదు గనుక తానిర్ణయం చేసినట్లు సభాధ్యక్షులు డా॥ హుస్సేన్ ప్రకటించారు.

తిరిగి రాకెట్ పరీక్షలు

మే 15 నుంచి

రష్యాలో పునరుద్ధరణ

మాస్కో, మే 11: మే 15 నుంచి పసిఫిక్‌పై పరుసగా రెండు మాసాలపాటు రష్యా, రాకెట్ పరీక్షలు నిర్వహించనున్నట్లు అధికార సోవియట్ వార్తాసంస్థ టాస్ నేడు ప్రకటన చేసింది.

అంతరిక్ష పరిశోధనకు ఉద్దేశించబడినమేలి రకపు వాహక రాకెటును పరీక్షించటం జరుగుతుందని యీ వార్తాసంస్థ తెలిపింది.

ఈ రాకెట్లను తుదిదశలు లేకుండా, భూమధ్య రేఖాప్రాంతాలపై ప్రయోగాత్మకంగా మే 15 నుంచి జులై 15 వరకు ప్రయోగిస్తారు.

అంతరిక్షాన్ని మరికొంత పరిశీలించే ఉద్దేశ్యంతో యీ పరీక్షలు నిర్వహించబడుతున్నాయి.

ఈ పరీక్షలుజరిగే సమయంలో రాకెట్లు ప్రయోగించబడనున్న రెండు రాకెట్ ప్రాంతాలకు నౌకలను, విమానాలను దూరంగా ఉంచవలసినదిగా సోవియట్ ప్రభుత్వం, యితర ప్రభుత్వాలను కోరుతున్నట్లు టాస్ ప్రకటించింది.

517 మంది యుద్ధ ఖైదీల విడుదల

మే 15, 17 తేదీల్లో

పారిస్, మే 11: మే 15, 17 తేదీల్లో చైనా అధికారులు సింకియాంగ్-టిబెట్ సరిహద్దుప్రాంతంలో 517 మంది భారత యుద్ధఖైదీలను విడుదలచేయనున్నదని నేడు నవచైనా వార్తాసంస్థ వెల్లడిచేసింది. యుద్ధఖైదీలను తీసుకుని వెళ్లటానికి మనుష్యులను పంపవలసిందిగా చైనా రెడ్‌క్రాసుసంఘం భారత రెడ్‌క్రాసుసంఘాన్ని కోరినట్లు వార్తాసంస్థ వెల్పింది. చనిపోయిన మిగతా ముగ్గురు యుద్ధఖైదీల శవాలను కూడా చైనీయులు అప్పగించనున్నారు.

మాజీ ప్రధానికి యావజ్జీవ శిక్ష

సెనెగాల్ హైకోర్టు తీర్పు

డేకర్, మే 11 ఆకస్మిక సైనిక విప్లవం ప్రారంభించేందుకు ప్రయత్నించారనే నేరారోపణపై మాజీ ప్రధాని మమాడ్‌డియాకు యావజ్జీవ నిర్బంధశిక్షను సెనెగాల్ హైకోర్టు నేడు విధించింది. ఒకకోటలో ఈయనను బంధీగా వుంచాలనికూడా తీర్పులో పేర్కొన్నది.

డా॥ రాఘవన్

కన్యాకుమారి, మే 11: కేంద్ర విద్యామంత్రిత్వశాఖ మద్రాసు విశ్వవిద్యాలయ సంస్కృత ఆచార్యుడు, డా॥ వి. రాఘవన్‌ను తిరుపతి కేంద్రీయ సంస్కృత విద్యాపీఠ త్రిపతి సొసైటీ అధ్యక్షునిగా నామినేట్ చేసింది వారు కీ. శే. ఎం. పతంజలిశాస్త్రి తదనంతరం ఈ పదవిని అలంకరిస్తున్నారు.

రక్షణనిధికి 53½ కోట్లు

న్యూఢిల్లీ, మే 11: నేటివరకు జాతీయ రక్షణనిధి నిమిత్తం కేంద్ర ఖాతాకు అందిన వగదు విరాళాల మొత్తం రు 53.57 కోట్లు.

కర్నూలుజిల్లాలో బస్సు రూట్ల స్వాధీనం సమస్య

పథకం నిలుపుదలకు సుప్రీంకోర్టు ఉత్తర్వు: జూన్ 10 కి విచారణ వాయిదా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, మే 11

కర్నూలుజిల్లాలో కొన్ని బస్సుమార్గాలను జాతీయంచేసే సందర్భమున ఆమోదించబడిన మూడుపథకాలకు సంబంధించిన దరిమిలాచర్యను సుప్రీంకోర్టులో న్యాయులు శ్రీ టి. సుబ్బారావు, రఘుబీర్‌దయాళ్, టి. ఆర్. మధోల్కర్ నిలుపుచేశారు. సోదరభాస్తు విచారణను జూన్ 10 కి వాయిదావేసి ప్రతివాదులను కౌంటరు, అర్జీదారులను సమాధానము దాఖలుచేయవలసిందిగా ఆదేశించారు.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఏప్రిల్ 19 న రిట్ దరఖాస్తులను తోసివేసి 30 వ తేదీన సుప్రీంకోర్టుకు అప్పీలు చేసుకొనుటకు అనుమతి ఇచ్చివున్నారు. అప్పీలుకు అనుమతిస్తూ 1963 ఏప్రిల్ 1 కి పూర్వమువలెనే రిట్ దరఖాస్తులు తేలేవరకు రోజుకు బస్సుకు రు. 25 లు చొప్పున చెల్లించేవరకు హైకోర్టు వారాలు 'స్టే' ఇచ్చారు.

బస్సు యజమానులు సుప్రీంకోర్టుకు పెట్టుకున్న అర్జీలో ఈ పథకాలక్రిందకు 100 బస్సులకుపైగా వస్తాయనీ రోజుకు రు. 25 లు చెల్లించాలనడము లాభాన్ని గుర్తించకుండా చేసిన నిర్ణయమనీ చెప్పుకున్నారు.

సుప్రీంకోర్టు ఏ ఆర్డరు లేకుండా తాత్కాలిక స్టే ఇచ్చారు.

శ్రీ పి. బాబుల్‌రెడ్డి, శ్రీ జి. సూర్యనారాయణ, శ్రీ కె. శ్రీనివాసమూర్తి, శ్రీమతి కె. అమరేశ్వరి అర్జీదారుల తరఫున శ్రీ పి. ఆర్. రామచంద్రరావు రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ తరఫున పోజరయ్యారు.

భారతీయ విమానాలను గూర్చి చైనా ఆరోపణ

విదేశాంగశాఖ అధికారి ఖండన

న్యూఢిల్లీ, మే 11: భారతీయ విమానాలు చైనా అంతరిక్ష సరిహద్దులను అతిక్రమించాయంటూ చైనీయులు ఇటీవల చేసిన ఆరోపణలను విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నిన్న ఖండించారు.

పెకింగ్ రేడియో, పత్రికలు భారతీయ విమానాలు అంతరిక్ష సరిహద్దులను అతిక్రమిస్తున్నట్లు ప్రచారంచేస్తున్నాయని ఆయన తెలియజేశారు.

జనవరి, ఫిబ్రవరి, మార్చిమాసాలలో తమ అంతరిక్ష సరిహద్దులపై 27 సార్లు అతిక్రమణ జరిగినట్లు ఆరోపణ. ఏప్రిల్ మాసాంతంలో చైనా భారతదేశానికి ఒకపత్రం పంపిందనికూడా ఆయన చెప్పారు.

"ఈ ఆరోపణలన నేను ఖండిస్తున్నాను. చైనా అంతరిక్ష సరిహద్దులను భారతీయ విమానం ఏదీకూడా అతిక్రమించలేదు. మన విమానం సింకియాంగ్‌రాష్ట్రం అంతరిక్షంలోకి వెళ్లిందన్న ఆరోపణ ఆనంబద్ధంగా వున్నది. భారతీయ విమానాలు చైనా అంతరిక్షంలోకి ఎక్కడా ప్రవేశించలేదు" అని ఆ ప్రతినిధి స్పష్టంచేశారు.

న్యూఢిల్లీ, మే 11: నైఋతి ఆసియాలో సమితి ప్రవేశం లభించేవిధంగా ప్రయత్నాలు కొనసాగించవలసిందిగా సమితి సర్వసభ్య సమావేశాన్ని కోరుతూ ప్రత్యేక సదస్సు నిన్న ఒక తీర్మానం [illegible]

టెండరు నోటీసునకు సవరణ

విషయము: విశాఖపట్టణము జిల్లా, తాటిపూడి రిజర్వాయరు పథకము-భృంగవరపుకోట తాలుకాలో గోస్తాని నదికి అడ్డముగా అనకట్ట నిర్మాణ విషయమై:

అయిటము పని: ¾", 1½", మరియు 3" పరిమాణముల గట్టిరాతి కంకర మరియు మెటల్ సేకరణ, సరఫరా.

పైన పనికి టెండర్లు అందుకొనబడు చివరి తేదీని (10-5-63నుండి) తేదీ18-5-63 సా॥ 4 గంటలకు మార్చబడియున్నది. టెండరు డాకుమెంట్లు తేదీ 8-5-63 మొదలు 17-5-63 (రెండు దినములు కలసి) వరకు అభించును. ఇతర వివరములైన ఎర్నెస్టు సొమ్ము డిపాజిట్టు వగైరాలు మామూలుగ నుండును.

డి. సత్యనారాయణ, 4/5
సూపరింటెండింగు ఇంజనీరు,
ఎఫ్. సి. సర్కిల్, ఏలూరు.

కార్బన్ బ్రష్‌లు



ఈ పనులకోసం తయారుచేయబడినవి



ఉత్తమంగా పనిచేయునవి



అందుచే మీకు కావలసిన పనులకు అర్హతగల ప్రకారమైన "క్రాంప్టన్‌లో" కార్బను బ్రష్‌లు తయారుచేయుదుము. మీ పనులకు అనువుగా, ప్రత్యేకమయిన కార్బను బ్రష్‌లను పొందగలరు. తృప్తికరంగానూ వుంటాయి. ఎలక్ట్రిక్ మోటారులకుగాని, లేక క్రేనులకు, ట్రాక్టర్ పనులకు, లేక లిఫ్టులకుగాని, మరి ఏ విధమయిన పనులకుగాని కావలసిన కార్బన్ బ్రష్‌లు సరిఅయిన గ్రేడును, రకమును సలహా ఇయగలము. సరఫరా చేయగలము. అత్యుత్తమమయిన కార్బనుతో, ప్రపంచ ప్రసిద్ధిచెందిన మార్గన్ క్రూసిబిల్ కంపెనీ వారిచే ఆమోదింపబడిన సాంకేతిక 'పద్ధతులతో తయారైన "క్రాంప్టన్‌కో" కార్బను బ్రష్‌లు నిర్వాహక సమస్యలు లేకుండా మీకు తృప్తినిస్తాయి.

వివరములకు వీరికి వ్రాయండి:

ది క్రాంప్టన్ ఇంజినీరింగ్ కంపెనీ (మద్రాసు) లిమిటెడ్.

హెడ్ ఆఫీసు: నెంబరు 1 సెకండు లైను బీచు, మద్రాసు.

బ్రాంచీలు: బెంగుళూరు, మధురై, కోయంబత్తూరు, సికింద్రాబాద్, విజయవాడ.

JWT/CE/CB/2173

చైనాదండయాత్ర రోజులలోనే:

భారతదేశంపై దాడికి పాకిస్తాన్ సంకల్పం

పంజాబు ముఖ్యమంత్రి కైరాన్ వెలడి

ఇండోర్, మే 11: చైనా భారతదేశంపై దాడి జరిపిన నాటినుండి పాకిస్తాన్ కూడా భారత్‌పై దాడిచేయటానికి పథకం వేసుకున్నదనిఅందుకు ఒక తేదీని నిర్ణయించుకున్నదని పంజాబ్ ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్ నిన్న రాత్రి ఒక సమావేశంలో వెల్లడిచేశారు.

నగరకాంగ్రెసు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. పాకిస్తాన్ యుద్ధ సన్నాహాలనుగూర్చి పంజాబ్ ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు వార్తలు అందుతున్నాయనీ కాని కొన్నికారణాలవల్ల పాకిస్తాన్ ఏ తేదీన దాడిచేయాలనుకుంటున్నదీ వెల్లడి చేయజాలదని శ్రీ కైరాన్ తెల్పారు.

పాకిస్తాన్‌లోని పరిస్థితులు నానాటికీ క్షీణిస్తున్నందున ముఖ్యంగా సైనిక స్థితిగతుల బాగుండనందున పాకిస్తాన్ తన దురుద్దేశాన్ని కార్యాచరణలో పెట్టగలదని వారు వివరించారు.

ఈ సమావేశానికి మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బి. వి. మండలాయ్, పంజాబ్ అంతరంగిక వ్యవహారాలమంత్రి, వ్యవసాయమంత్రి పాల్గొన్నారు

చైనాదండయాత్ర జరిగిన అనుభవాన్నితుడిచివేసేంతవరకు విశ్రమించబోమని పంజాబీలు శపథం తీసుకున్నారని వారు విన్నవించారు. రైఫిల్స్ ప్రయోగంలో పంజాబ్ 2 లక్షమంది స్త్రీలతోసహా 20 లక్షలమందికి శిక్షనిస్తున్నదని వారు తెల్పారు.

అహమ్మదాబాద్, మే 11: ఇదివరలో గౌహతి మునెకద్రి కార్యాలయం జనరల్ మేనేజర్‌గా పనిచేసిన రెడ్డి నెట్ జనరల్ మేనేజరుగా నూనెశుద్ధి కార్యాలయం జనరల్ మేనేజరుగా నియమితులైనారు. జూన్‌నెలలో పదవీస్వీకారం చేస్తారు.

ఫ్రాన్స్ తలపెట్టిన అణ్వస్త్ర పరీక్షలు

విరమించుకోవాలని ఉథాంట్ విజ్ఞప్తి

బర్గ్‌గ్రేడ్, మే 10: పసిఫిక్ మహాసముద్రంలో చేయదలచుకున్న అణ్వస్త్ర పాటవ పరీక్షలను విరమించుకోవలసిందని సమితి కార్యదర్శి ఉథాంట్ ఫ్రెంచి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లు టాన్‌జంగ్ వార్తాసంస్థ తెల్పుతోంది.

"త్వరలో జరుగనున్న" ఈ పరీక్షలవల్ల "వాతావరణం మరింత [illegible] కావటమే కాక, అణ్వస్త్ర పాటవ [illegible] నిషేధపు ట్రాన్సుందల కుదుర్చు కొనడాని[illegible] ప్రస్తుతం కొనసాగు మంతనాలపై తీవ్రమైన ప్రభావం ఉండగలదని" కూడా ఉథాంట్ తమ ప్రకటనలో పేర్కొన్నారు.

బరోపాదేశాలలో పర్యటిస్తున్న శ్రీ ఉథాంట్ నేటి ఉదయం ఇక్కడనుంచి రోమ్‌నగరం మీదుగా లండన్‌కు బయలుదేరివెళ్లారు.

ప్రజారోగ్యశాఖ స్టోరునుంచి 95 బస్తాలసిమెంటుమాయం

ట్రిచూర్, మే 10:

ఇక్కడి ప్రజారోగ్య విభాగానికి చెందిన స్టోరు గదినుంచి 959 బస్తాల సిమెంటు మాయమైంది.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు సాగిస్తున్నారు.

స్టోరు గుమాస్తా కృష్ణఅయ్యంగార్‌ను ఉద్యోగంనుంచి తాత్కాలికంగా తొలగించారు.



మీరు డబ్బు ఖర్చుపెట్టడము కంటె డబ్బు ఆదాచేయడము ఎంతో అవసరము!

ధరలు హెచ్చుగానున్న యీ రోజుల్లో కూడ ఎలాగో అలాగ ఆదా చేయడము తప్పని సరి. కనుక ప్రతి నెల జీతము వచ్చే రోజున తప్పకుండా కొంత డబ్బును బ్యాంకులో వేస్తే అది అవసరమునకు ఆదుకువరుతుంది. దానితో మీకు భావిలో ఆర్థిక రక్షణ కూడ ఏర్పడుతుంది. బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క వివిధ పొదుపు పథకాలలో మీకు ఒకటి తప్పకుండా వీలుగా ఉంటుంది. నేడే మీ స్థానిక బ్రాంచిని సంప్రదించండి.

* సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్: 3% వడ్డీ.
* మైనర్స్ సింగిల్ సేవింగ్స్ అకౌంట్: 14 ఏళ్ల పైబడిన పిల్లలు దీనిని వారంతట వారే నిర్వహించగలరు.
* రికరింగ్ డెపాజిట్ అకౌంట్: నెలనెలా రు. 10 లేక దాని యొక్క గుణిజ సంఖ్యను 40, 86 లేక 120 నెలం కాలమునకు నిలవ చేయండి. సంవత్సరమునకు 4½% చక్ర వడ్డీ.
* ఫిక్సెడ్ డెపాజిట్ అకౌంట్: 1 ఏడాది నుండి 5 ఏళ్ల వరకు ఉంచవచ్చును. సంవత్సరమునకు 5% వరకు వడ్డీ. ఏడాదిలో 2 సార్లు వడ్డీ చెల్లించబడును.
* కేష్ సర్టిఫికేట్స్: 3 ఏళ్ల రు. 100 సర్టిఫికేటును రు. 88.25 లకు, 5 ఏళ్ల రు. 100 సర్టిఫికేటును రు. 79.25లకు కొనగలరు.

మేము అందచేసే అన్ని సౌకర్యములను గురించిన వివరములుగల 'మీ సేవే మా లక్ష్యం' అన్న ఉచిత పుస్తకము కావాలని వ్రాయండి

ది బ్యాంక్ ఆఫ్ బరోడా లిమిటెడ్ (స్థాపితము: 1908) హెడ్ ఆఫీస్: బరోడా

JWT-BB-1065

టెండరు నోటీసు

కర్నూలు మునిసిపాలిటీ

1963-64సం॥లకు కర్నూలుమునిసిపాలిటీవారి పి.హెచ్. శాఖకు బిన్నీకాకి (డిల్, తోలు చెప్పులు, ఫినైలు, గంధకపుపొడి, వీరలు మరియు నోలి బట్టలు (చేనేత) వాషింగు సబ్బులు, పీపులు కట్టలు మరియు గంధలను సరఫరా చేయుటకై సీలువేయబడిన టెండర్లు దిగువ వంతకవుదారునికి తేది 16-5-63 న గాని అంతకు ముందుగాని పంపవలెను. టెండరు షెడ్యూలు మరియు ఇతర వివరములకు ఫారం ఒకటికి రు. 1-05 చెల్లించి పొందవచ్చును.

డాక్టర్ ఎ. మోహన్‌రంగం,
కమిషనర్-డెలిగేట్.

ఫ్యాక్టరీ ప్లానింగ్ సెల్,

రక్షణమంత్రి శాఖ, న్యూఢిల్లీ

దిగువ తెలిపిన ఖాళీలకు భారత పౌరులు, భారతదేశమందు శాశ్వతముగా వసింపదలచి పాకిస్థాన్ నుండి వచ్చిన భారత పౌరులు, పాకిస్థాన్ పరదేశులు లేక పొందిచ్చేరివాసులు మరియు నేపాల్ లేక టిబెట్టువాసులు, (వీరు భారతదేశమునకు తేది 1-1-62 కు ముందు వచ్చినవారు) వద్దనుండి నిర్ణీతఫారములలో దరఖాస్తులు కోరబడుచున్నవి. ఈ ఫారములను ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ, ఫ్యాక్టరీ ప్లానింగ్ సెల్, రక్షణ మంత్రిశాఖ, న్యూఢిల్లీ నుండి పొందవచ్చును. అన్ని ఉద్యోగాలకు హెచ్చు వయోపరిమితి తేది 1-5-63 నకు 35 సం. షెడ్యూల్డుకులము/తెగల అభ్యర్థులకు 5 సంవత్సరములు సడలింపబడగలవు. అన్నివిధమున సమానముగ నుండుటచేత షెడ్యూల్డుకులము/తెగల అభ్యర్థులు మరియు పింప్లాయిమెంటు ఎక్స్‌ఛేంజిద్వారా పంపబడిన అభ్యర్థులకు ప్రాధాన్యత కలదు.

(i) ఫోర్‌మెన్ (గ్రేడు II. జీతం: రు. 250 - 10 - 290 - 15-380. (మెకానికల్ ఇంజనీరింగు 90, ఎలక్ట్రికల్ ఇంజనీరింగు 9, మెటలార్జిస్టులు 15, కెమికల్ ఇంజనీరింగు 21, మరియు కెమిస్టులు 15) అర్హత, అనుభవము: డిప్లొమాతో 2 సంవత్సరములు అనుభవము. లేక బి. ఎస్. సి. లో ఖ్యాతిచెందిన సంస్థలో రెగులర్ అప్రెంటిస్‌షిప్‌గమండి ఆయా వృత్తులందు ఒక సంవత్సరములు అనుభవము గలిగి అనగా కెమిస్టు బి. ఎస్‌సి. తప్ప కెమిస్టులకు రెండు సంవత్సరములు అనుభవము లేక ఎం.ఎస్‌సి.గ కెమిస్టులుకై యుండవలెను.

(ii) సూపర్‌వైజరు (గ్రేడు ఎ. జీతం: రు. 205-7-240-8-280 (మెకానికల్ ఇంజనీరింగు 90, ఎలక్ట్రికల్ ఇంజనీరింగు 9, మెటలార్జిస్టులు 30, కెమికల్ ఇంజనీరింగు 42, మరియు కెమిస్టులు 15) అర్హత అనుభవము: డిప్లొమాతో 1 సంవత్సరము అనుభవము లేక బి. ఎస్‌సి.తో ఖ్యాతి చెందిన సంస్థలో రెగులర్ అప్రెంటిస్‌షిప్‌గ మండి ఆయా వృత్తులందు ఒక సంవత్సరములు అనుభవము గలిగి అనగా కెమిస్టు బి. ఎస్‌సి. తప్ప కెమిస్టులకు రెండు సంవత్సరములు అనుభవము.

(iii) సూపర్‌వైజర్లు (గ్రేడు బి. డిప్లొమాగలవారికి జీతం: రు. 175-6-205 - 7 - 240. ఇతరులకు జీతం: రు. 150-5-175-6-205-ఎబి-7-240. (మెకానికల్ ఇంజనీరింగు 90, ఎలక్ట్రికల్ ఇంజనీరింగు 9, కెమిస్టులు 15) అర్హత, అనుభవము: మెకానికల్/ఎలెక్ట్రికల్ ఇంజనీరింగులకు ఆయా వృత్తులందు ఒక డిప్లొమా లేక బి. ఎస్‌సి. తో ఖ్యాతిచెందిన సంస్థలో రెగులర్ అప్రెంటిస్‌షిప్. కెమిస్టులకు బి ఎస్‌సి. అభ్యర్థులు ఇతర విధములుగా అర్హులైన ఆయావృత్తులందు తగిన అనుభవం గల వారికి ఎన్నుకోబడు అధికార్లు విద్యార్హతలలో సడలింపు చూపబడుదురు. అన్ని ఉద్యోగాలు తాత్కాలికము. కాని వారిని తర్వాత శాశ్వతముగ చేయుటకు ఆలోచింపబడును. ఎన్నుకోబడిన అభ్యర్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వబడును. ఉద్యోగసమయములయందు సివిల్ సర్జన్‌వారి ఫిజికల్ ఫిట్‌నస్ సర్టిఫికేటు దాఖలు చేయవలెను. జీతంతోపాటు అన్ని ఉద్యోగములకు కేంద్ర ప్రభుత్వరేట్లు అలవెన్సులు యివ్వబడును. తగినటువంటి సందర్భాలలో హెచ్చు ప్రారంభ జీతం ఇవ్వబడును. డిపార్టుమెంటు వారి షరతులకు లోనై తగిన సందర్భాలలో పై ఉద్యోగములకు అవకాశము యివ్వబడును.

దరఖాస్తులలో ప్రకటించిన పోస్టులు ఆర్డరు రు. 2/-(షెడ్యూల్డుకులము/తెగలకు రు. 0-50 న. పై.)లను చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, రక్షణ మాత్యశాఖ, న్యూఢిల్లీ వారి పేరునకు పంపుచు అచెల్టు చేయించిన పోస్టుమెనియల్స్ కాపీలను, సర్టిఫికేట్లను బతర్చి ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ. ఫ్యాక్టరీ ప్లానింగ్ సెల్, రక్షణ మాత్య శాఖ, రూం. నెం. 98, 'జి' బ్లాకు, న్యూఢిల్లీ-11, వారికి తేది 31-5-63 లోగ పంపవలెను. దరఖాస్తు ఫారములను కోరువుడు 9" × 4" సైజుగల స్వదస్తూరి కవరును పంపవలెను. ఇంటర్వ్యూలు భారతదేశములందు ఎన్నుకోబడిన స్థలములందు జరుగును. ఈ విషయము తర్వాత తెలుపబడును.

ఇంటర్వ్యూకు పిలువబడిన అభ్యర్థులురాన పోను తమసొంత ఖర్చులమీదనే హాజరుకావలెను ఎన్నుకోబడిన అభ్యర్థులు తమ సొంత ఖర్చుల మీద తెలిసినచోట్ల లో హాజరుకావలయును. ప్రభుత్వము, క్వాసీ-ప్రభుత్వ సంస్థలలోని వారు తమ ఆఫీసుద్వారా దరఖాస్తు చేయవలయును. అభ్యర్థులు ఆర్డినెన్సు ఫ్యాక్టరీలదేనిలోనైనను పనిచేయవలెను.

బ్రాకెట్లలో తెలిపిన ఉద్యోగముల సంఖ్య మార్పు చెందవచ్చును.

DA—I(175)/63.

గోధుమచారి వైసీకి 8 ఏళ్లు

పెన్‌కొవిస్కీకి మరణదండన: రష్యన్‌కోరు తీర్పు

మాస్కో, మే 11: గూఢచారి పనులను సాగించిన బ్రిటిష్ వ్యాపారి, గ్రేవిల్లి వైసీకి నేడు రష్యను సుప్రీంకోర్టు 8 ఏళ్ళు కారాగార వాసాన్ని విధించింది. మొదటి మూడేళ్ళు జైల్లో, మిగతా అయిదేళ్ళు శ్రామికశిబిరంలో వారు నిర్బంధంలో ఉంచబడతారు.

వారితోటి నేరస్థుడైన రష్యన్ పెన్‌కోవస్కీకి సుప్రీంకోర్టు మరణశిక్ష విధించింది.

రష్యా రాజ్యాంగంక్రింద పెన్‌కోవస్కీ అధ్యక్షుడు, శ్రీ బెజ్వెన్ క్షమాభిక్షను కోరవచ్చును.

శిక్షావధిని తగ్గించవలసిందిగా వైసీ అప్పీలు చేసుకోవచ్చును. భర్తతో మాస్కోకి వచ్చిన తర్వాత వైసీని వారు తన శిక్షను తగ్గించవలసిందిగా రష్యన్ పార్లమెంటును కోరమన్నారని పత్రికాప్రతినిధులకు వెల్లడి చేశారు.

శ్రీ పెన్‌కోవస్కీకి మరణశిక్ష విధించినట్టు కోర్టు తీర్పు చెప్పగానే కోర్టుకు హాజరైన ప్రేక్షకులు హర్షధ్వానాలు చేశారు. శ్రీ పెన్‌కోవస్కీ భయంతో వారు తెలివి మారారు. ఇంకేవిధమైన ఆందోళనను వ్యక్తం చేయలేదు

లాల్‌భాయ్ సంస్కృత విద్యామందిరం

అహ్మదాబాదు, మే 11: ప్రధాని శ్రీ నెహ్రూ నేటి లాల్‌భాయ్ దళపతిభాయ్ భారతీయ సంస్కృత విద్యామందిరానికి ప్రారంభోత్సవం జరిపారు.

స్థానిక పారిశ్రామికవేత్త, శ్రీ కస్తూర్‌భాయ్ లాల్‌భాయ్ ఆర్థిక సహాయంతో ఈ విద్యామందిరం ఏర్పాటు చేయబడింది. ఈ విద్యామందిరం పాత తాళపత్ర గ్రంథాలను సేకరించి భద్రపరుస్తుంది. వాటి అధ్యయనానికి, పరిశోధనకు ఇదొక కేంద్రం కల్పిస్తుంది.

పాతకాలంనాటి తాళపత్ర గ్రంథాలు భారతదేశమంతటా దొంకటమేగాక వాటిలో కొన్ని లేక వాటి అనువాదాలు గ్రీకు ఎరబి, టిబెట్, చైనాల్లో పెరుగుతున్నాయని ప్రధాని తెల్పారు. వాటిని నవ్యంగా సంకలనంచేసి సమచితరీతిలో ఉంచటం అవసరమని వారన్నారు.

తర్వాత వారు న్యూఢిల్లీకి ప్రత్యేక విమానంపై వెళ్ళారు. గుజరాత్‌లో వారు మొత్తం నాలుగురోజులు ఉన్నారు.

జోహానెస్‌బర్గ్‌లో గృహనిర్బంధంనుంచి తప్పించుకు పారిపోయివచ్చిన జాక్‌హాడ్జసన్ (టోకువ్యాపారి) ఆయనభార్య రీకా: దక్షిణ ఆఫ్రికా ప్రభుత్వాధికారులు కన్నుగప్పి, బచువాన్‌లాండ్‌కు పారిపోయివచ్చిన ఈ తెల్లఆఫ్రికనులను కమ్యూనిస్టులుగా వారి ప్రభుత్వం చిత్రిస్తున్నది. — యు. పి. ఐ.]

శ్రీవాణిరంగం

పిల్చ్‌పైహుస్సేన్ ఆలీగెలుపు: చెస్ పోటీలలో ముందడుగు

బొంబాయి, మే 11: హైదరాబాద్ ఆటగాడు హుస్సేన్ ఆలి, ఒరిస్సా ఆటగాడు కె. పిళ్ళేను 33 ఎత్తులలో ఓడించాడు. లోగడ వీరిద్దరూ జాతీయ ఛాంపియన్ ఎం. ఆర్. పై విజయం సాధించివుండడం గమనార్హం.

ఏడవరౌండ్ ఆటలు నేటికి పూర్తి అయ్యేటప్పటికి మహమ్మద్‌హుస్సేన్, హుస్సేన్ ఆలి (హైదరాబాద్); ఎస్. ఎస్. దవే తలా 5½ పాయింట్లతో ముందడుగు వేసివున్నారు.

నేటి మ్యాచిలో మరొకశిష్యం సధిల్కర్ మహమ్మద్ హుస్సేన్‌ల మ్యాచి "డ్రా"కావడం.

మహారాష్ట్రి ఛాంపియన్ మదన్‌ఆలీ గామ్ 50 వ ఎత్తులో ఎస్. ఆర్. పై ఓడించబడినవారు.

మరికొన్ని గేములఫలితాలిని: (మొదట పేర్కొన్నవారు గెలుపొందినట్లు)

ఎస్. సి. డి. జెనర్ : సి. బాసిరజా.
పి. తిలక్ : కె. కె. నుక
ఆర్. ఎఫ్. కాడన్ : డి. వి. రంగారావు

హైదరాబాద్ క్రీడావార్తలు

హైదరాబాద్, మే 11: 1962-63 సంవత్సరంలో ఆంధ్ర పదోన్నతులను, ఇతర రాష్ట్రాలలోను వేర్వేరు టోర్నమెంటులలో గెలుపొందిన ముగ్గురు సివిల్ ఫ్రీ గ్రౌండ్ టీములను హైదరాబాద్ కార్పొరేషన్ విద్యాపరిషత్ ప్రత్యేకసంఘం ఎనిమిదవ తేదీన సన్మానించింది. ఆటగాళ్ళను ప్రసంసిస్తూ మేయర్ శ్రీమతి కుముదినీదేవి ప్రసంగించారు.

* * *

ఎనిమిదిమైళ్ళ సైకిల్ పోటీలో తదారు టాగోర్ (టోఫీ) వరుసగా మూడవ సంవత్సరం కె. దశరథరావు (ఆంధ్రప్రదేశ్ పోలీస్) గెలుచుకొన్నారు. మూడు మైళ్ళకు జూనియర్‌లకు జరిగిన పందెమును షేక్ మహబూబ్ హుస్సేన్ స్వీకరించి రెండుమైళ్ళకు జరిగిన పందెమును గఫర్ ఉస్మాన్ గెలుచుకున్నారు.

ఫైనలులో బెంగాల్, మైసూర్ మహిళలు

బాస్కెట్‌బాల్ పోటీల ఫలితాలు

బెంగుళూరు, మే 12: నేడు క్వార్టర్ ఫైనల్ పోటీలలో బెంగాల్ (విజేత) మహారాష్ట్రను 61-38 పాయింటులతోను, మైసూర్ రాజస్థాన్‌ను 48-38 పాయింట్లతోను ఓడించి ఫైనల్లకు చేరినవి.

నిన్న వర్షం కారణం మ్యాచీలు సాగలేదు.

భారత్‌కు ఆయుధాలు: ఆయూబ్ కన్నెర్ర

పాశ్చాత్యరాజ్యాలకు వివేకోదయం కావాలట

ఖట్మాండూ, మే 11: భారత్‌కు పాశ్చాత్య రాజ్యాలు "భారీగా" ఆయుధ సహాయం చెయ్యడంపట్ల పాకిస్తాన్ అధ్యక్షుడు డా॥ ఆయూబ్ ఖాన్ నేడు తిరిగి ఆందోళన వ్యక్తపరిచారు.

లోగడ భారత్‌చేసిన బెదరింపుల దృష్ట్యా నేమి, తెల్సిన ఒత్తిడి కారణంగానేమి భారత్ ఆయుధాలు పను ర్కుకొనడంలో ఉద్దేశం చైనాదాడినుంచి రక్షణకాదని భావించవలసి వస్తున్నదన్నారు. నిజానికి చైనాను చి భారత్‌కు దాడిప్రమాదం బహుశా లేదన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు.

పత్రికా విలేకరుల గోష్ఠిలో ఒకప్రశ్నకు జవాబిస్తూ, పాకిస్తాన్ ఏ సైనికకూటానికి చెందదని, ఆత్మరక్షణకు ఉద్దేశించిన కొన్ని ఒడంబడికలతోమటుకు సంబంధం పెట్టుకున్నదని అయూబ్ వాదించారు.

భారత సాయుధబల వృద్ధివల్ల పిరికిప్రమాదానికి ఆయుధాలిచ్చినవారే బాధ్యులని, వారిలో వివేకం ఉదయించగలదని ఆశిస్తున్నానని చెప్పారు.

నేపాలీ విలేకరుల ప్రశ్నలకు జవాబిస్తూ, భారత్‌సమకూర్చుకొంటున్న ఆయుధసంపత్తి చైనాను చి రాగలదనుకొంటున్న ప్రమాదం కంటె చాలా హెచ్చు అని ఆయూబ్‌ఖాన్ జవాబిచ్చారు.

భారత్‌పై ఘోరదుష్కృతులకు టిబెట్‌ను సైనికస్థావరంగా మార్చుతున్నారన్న వాదన సైనిక విజ్ఞానం కలవారికి హాస్యాస్పదంగా తోస్తుందన్నారు.

చైనా భారత్ సరిహద్దు 2500 మైళ్ళ పొడవునా చాలా ఎత్తయిన ప్రదేశమునడంచేత భారత్‌పై పెద్దపెట్టున దాడిగాని, ఓటెట్‌ను ఆందుకుని సైనికస్థావరంగామార్చడం గాని సాధ్యంగాదని అన్నారు. ఆ ప్రాంతంలో అన్ని రోడ్డు నిర్మాణం పూర్తి అయినప్పటికీ పెద్దపెట్టున దాడికి సరిహద్దులో సైన్యసమీకరణ సాధ్యపడదన్నారు.

ఇతర దేశాలకూ ప్రమాదమట!

భారత్ సైనికపాటవ వృద్ధివల్ల పాకిస్తాన్‌కేకాక పొరుగురాజ్యాన్నింటికి ప్రమాదం కలదని అయూబ్ వ్యాఖ్యానించారు.

అయితే విషయమై నేపాల్‌రాజ్ తో కాని ఇతర నేపాలీనాయకులతోకాని తాను చర్చించినదీ లేనిదీ అయూబ్ వెల్లడించలేదు. భారత నాయకులు ఎవరైనా ఇక్కడ వుండివుంటే వారితో తప్పక చర్చించివుండేవాడనని మటుకు ఆయన అన్నారు.

కాశ్మీర్‌సమస్యా పరిష్కారానికి మధ్యవర్తి నియామకం గురించి అడుగగా ఆతిత్వరలో ఢిల్లీలో భారత్-పాకిస్తాన్ మంత్రులమధ్య ఆరవదశత చర్చలు ప్రారంభం కానున్నందున ఇప్పుడే ఏమీ చెప్పజాలమన్నారు.

ఆసియాలో తెల్లా అవసరమైనది శాంతి మండలం అని వ్యాఖ్యానించారు.

మధ్యాహ్నం ఆసియా వ్యవహారాలమండలి సమావేశంలో అయూబ్ ప్రసంగిస్తూ పెద్ద రాజ్యాల ప్రక్కనవున్న చిన్నరాజ్యాలు ఇప్పటికీ భయజీవితం గడుపుతున్నవన్నారు.

గన్నవరం ఆక్విడక్టుపై దీపాలకు ప్రారంభోత్సవము

మంగళ, మే 12: డెల్టా గన్నవరం ఆక్విడక్టుపై రూ 18 వేల ఖర్చుతో నిర్మించిన విద్యుద్దీపాలకు ప్రజాపనులశాఖ మంత్రి శ్రీ బి. గత బుధవారం మధ్యాహ్నం ప్రారంభోత్సవం చేశారు.

ఈ దీపాల ఏర్పాటులో చాలా ఏండ్లనుంచి విధించబడిన ఆక్విడక్టుపై రాకపోక నిబంధనలు రద్దయిపోయాయి. గన్నవరం ఆక్విడక్టు వద్ద మంత్రి ప్రభృతులకు సబ్ డివిజనల్ ఇంజనీరు శ్రీ బి. రామారావు, కైరింగు కంట్రాక్టరు శ్రీ ఎ. సుబ్బారావు స్వాగతం చెప్పారు.

దీపాలకు స్విచ్ ఆన్ చేసిన అనంతరం, ఆక్విడక్టును మంత్రి చూచి, ఆక్విడక్టు కాలువద్వారా వెళ్లే నీటి వివరాలను ఇంజనీర్లను అడిగి తెలుసుకొన్నారు. శ్రీ సుబ్బారెడ్డి గన్నవరం ఆక్విడక్టును చూడడం ఇదే ప్రథమం. (వ్యా. వి.)

సిరాజుద్దీన్ కంపెనీ వ్యవహారాల దర్యాప్తు

న్యాయమూర్తి దాస్‌కు ప్రధాని అభ్యర్థన

న్యూఢిల్లీ, మే 11: కేంద్ర గనులు ఇంధనశాఖ మంత్రి శ్రీ కె. డి. మాలవియాకు సంబంధించినంతవరకు సిరాజుద్దీన్ కంపెనీ వ్యవహారాల దర్యాప్తు జరుపటానికి సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ దాస్‌ను ప్రధానమంత్రి అభ్యర్థించినట్లు తెలుస్తున్నది.

దండకారణ్య-బలంగిర్-కిరిబురు రైల్వే ప్రాజెక్టులు,

టెండరు నోటీసు

నెం. KB/39/63/8-5-63

కొత్తవలస-బైలడిల్ల కొత్త రైల్వేలైను నిర్మాణము సందర్భములో "ఎన్. కోట సబ్ డివిజను మీద వంతెనలను కాపాడు పనులు చేయుట, మరియు ఇతర రకములైన పనుల"కై అనుభవంగల కంట్రాక్టర్లవద్దనుండి నిర్ణీత ఫారములలో సీలువేయబడిన టెండర్లు 15-6-63 తేది సా॥ 3 గంటలవరకు కోరబడుచున్నవి. టెండర్లను అదేరోజు సా॥3-30 గంటలకు దిగువ తెలిపిన ఆఫీసువద్ద తెరువబడును. టెండరుకైన ఎర్నెస్టు పైమ్ము రు. 6,780/-

కంట్రాక్టు షరతులతోగూడిన టెండరు ఫారము వగైరా కావలసినవారు దిగువ వంతకవుదారుని ఆఫీసులో 14-6-63 తేదీవరకు పని చేయు దినములలో ఏనాడైనను ఫారము 1-కి రు. 5/-(అయిదు రూపాయలు మాత్రం)-ఈసొమ్ము తిరుగుజమరాదు-చీఫ్ కాషియర్, డి.బి.కే.రైల్వే ప్రాజెక్టు, వాల్తేరు ఆర్. ఎస్. వారికి స్వయముగా గాని లేక మనియార్డరు ద్వారాగాని చెల్లించి, పొందినరశీదును టెండరు ఫారములకై కోరుదరఖాస్తుకు జతపర్చి పంపవలెను.

చీఫ్ ఇంజనీర్,
డి. బి. కే. రైల్వేప్రాజెక్టు,
దొండపర్తి, వాల్తేరు ఆర్. ఎస్.

తెలుపు ఆయింట్‌మెంట్
బి-టెక్స్
తామర, దురద, కురుపులు, గజ్జి, మొటిమలు, పుండ్లు, చలితో చెయ్యి కాలు పగుళ్లకు, జంతువుల దెహముమీద గాయములకు వాడినచో అవి తప్పక నయమగును
B-TEX BOMBAY
స్టాకిస్టులు: మాంగిరాల్ హాస్పిటల్, విజయవాడ

ఆకాశవాణి

తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1.30; సా॥ 6; రా॥ 9.

మంగళవారం మే 14

హైదరాబాద్-ఎ

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత కార్యక్రమ వివరణ 6-45 భక్తిరంజని (విజయవాడనుండి రిలే) 6-55 సూక్తిముక్తావళి 7-15 ఎమ్. తాంశం 7 20 హిందూస్థానీ సంగీత శిక్షణ 7-30 సుగమసంగీత 7-45 శాస్త్రీయ సంగీత్ విద్వాంసులతో 8-15 విజయవాడ వరె 9-00 ప్రసారసమా.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము సహకార పద్ధతిలో కుటీరపరిశ్రమలు ప్రసంగము ఏం బాలకోటయ్య 1-00 వనితవాణి (విజయవాడనుండి రిలే) 1-30 వాద్యగోష్ఠి నిలయవీణ ఎం.ఎల్ 1-40 హిం. వా. 2-00 బి వరె 2-10 ఉ. వా. 2-20 బి వరె 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు కార్యక్రమ వివరణ 6-05 ప్రా. వా. 6-20 సుగమసంగీత్ జె. పి. పోష్ 6-30 నగరవాణి 7-15 చిన్నపిల్ల శ్రోతలకు 7-30 బి వరె 7-45 రేడియో వార్తావాహిని 8 శ్రోతలు కోరిన పాటలు 8-30 కె. ఎల్. సుబ్రహ్మణ్యయ్యర్ 8-55 నేటి విశేషం 9-15 ఉ. వా. 9-30 హరికథ (విజయవాడ నుండి రిలే) 10-35 వాతావరణసూచన, జనగణమన ప్రసారసమాప్తి.

హైదరాబాద్ (బి)

(49. 02 మీటర్లు)

ఉ॥ 6-30 ఎవరె 7-45 ప్రసార సమాప్తి.

(60.12 మీటర్లు.)

8-0 ఎ వరె 9-0 ప్రసారసమాప్తి.

(42.02 మీటర్లు)

మ॥ 12-30 ఎ వరె 2-0 వాతావరణ సూచన 2-30 ప్రసార సమాప్తి.

69.12 మీటర్లు)

సా॥ 6-00 ఎ వరె 6-20 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 సాహిత్య సందిని సాహిత్య కార్యక్రమం 7-45 ఎ వరె 9-15 భారతదేశం చైనాభూతం 9-30 ఎ వరె 10-35 వాతావరణ సూచన జనగణమన ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-35 ప్రసార విశేషాలు 6-45 భక్తిరంజని, వారాయణదాస్ కృతులు 6-55 సూక్తిముక్తావళి 7 15 నేటివిశేషం 7-20 చతురంగం కవిబంధ కార్యక్రమం 7-30 అమ్మ అధికార్ 8-15 దేశభక్తి గీతాలు 8-30 మహేంద్రవాడ బాపన్నశాస్త్రి 9-00 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్‌నుండిరిలే) 1-00 వనితావాణి స్త్రీల కార్యక్రమం 1-30 భారతదేశం చైనా భూతం 1-40 హిం. వా. 2-00 తాపారణ సూచన ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనల 6-05 ప్రాం.వా. 6-20 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7.15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 సాహిత్యసందిని, (హైదరాబాద్‌నుండి రిలే) 7-45 రేడియోవార్తావాహిని (హైదరాబాద్ నుండి రిలే) 8-00 పాంచజన్యం 8-30 కల్పలత శ్రోతలుకోరిన పాటలు 8-55 నేటి ముఖ్యాంశాలు 9-15 భారతదేశం: చైనా భూతం, 9-30 రుక్మిణీహరణం: హరికథ ప్రయోగ నరసింహశాస్త్రి (హైదరాబాద్ నుండి రిలే) 10-30 వాతావరణసూచన, జనగణమన ప్రసారసమాప్తి.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళగానం 6-50 తుది ప్రిపేరేషన్ 7-00 ఆరుగురు నాయకులు: మహాత్మా గాంధీ 7-05 వాద్యసంగీతం 7-10 నేటికార్యక్రమ వివరణ 7-15 త వా. 7-30 తొలుదినుర్విగ్ 7-35 ఇళైవల్లి ఎం. ఎం. దండపాణి దేశికర్ 7-45 రేడియో మేలర్ 8 00 మధురగీతం 8-15 ప్రసారసమా.

మ॥ 1-00 కూడర్ నిగిప్పి 1-30 గానమంజరి 1-40 హిం. వా. 1-50 వాతావరణసూచన 2-00 త. వా. 2-10 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 కోసైమణి 6-00 నిరామ సంగీతం 6-05 ప్రా. తీయ వార్తలు 6-20 గ్రామములకు (తిరుచి నుండి రిలే) 7-15 త. వా. 7-30 చిత్ర గానం 7-45 పి. లీల గాత్రం 9-00 సంగీతమాల 9-15 దేశభక్తి పాటలు 9-30 ప్రాయశ్చిత్తం (తమిళ నాటకం) 9-45 కవి వాల్ కేథీర్: స్వీయ కవిత (తిరుచి నుండి రిలే) 10-00 బి వరె 10-30 వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్తి.

మద్రాసు (బి)

(211.3, 60.98 మీ.)

ఉ॥ 6-40 ఆంగ్లంలో వార్తలు 6-45 ఎ వరె 7-15 సంగీతమంజరి 7-30 ఎవరె 8-15 ప్రసార సమాప్తి.

(211.3, 41.90మీ.)

మ॥ 12-00 కార్మికుల కార్యక్రమం 1-00 కదంబం 1-15 వాద్యగోష్ఠి 1-40 గీతమంజరి 2-00 మధురగీతం 2-10 ప్రసార సమాప్తి.

(211.3, 60.98 మీ.)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 6-05 ఎ వరె 6-20 వాతావరణ సూచన 6-30 కార్యక్రమ వివరణ 6-35 ఎస్. రామస్వామి 7-15 గోటువాద్యం: నీయుద్వాంసులు 7-30 సమరంగం (తిరుచినుండి రిలే) 7-45 ఎవరె 8-55 నేటి విషయము 9-15 భారతదేశం చైనాభూతం 9-30 ఆంగ్ల వినంగం 9-45 సంగీతమృతం ఎమ్. బాలమురళీకృష్ణ 10-35 జనగణమన ప్రసారసమాప్తి.

డా॥ నాయకర్ దంపతులకు జరిమానా

డర్బన్ శివార్లలో నివసించిన ఫలితం

డర్బన్, మే 12 డర్బన్‌శివారులో న్యాయవిరుద్ధంగా నివసిస్తున్నారని, దక్షిణాఫ్రికాలోని భారతీయసంఘాధ్యక్షుడు డా. గంగాధర మొహందీ వాయకర్ దంపతులకు ఒక్కొక్కరికి 50 రాండ్ల (25 స్టర్లింగులకు సమానము) చొప్పున విన్న డ్బన్ మేజిస్ట్రేటు జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో 30 రోజులు జైలుశిక్ష నమభవించవలె మేజిస్ట్రేటు తీర్పులో పేర్కొన్నారు.

దర్బన్ శివారుప్రాంతము తెల్లవాళ్ళకు మాత్రమేనని ఎకటించబడినదట. వాయకర్ దంపతులు అక్కడ 25 ఏండ్లుగా వుంటున్నారు.

పై శిక్షగాక డా. వాయకర్ దంపతులకు 30 రోజుల శిక్ష విధించబడినది. అయితే 1964 ఫిబ్రవరి 11వ తేదీ వాటికి ఇబ్బు కాలిచేసిపోవాలనే షరతుపై ఈ శిక్ష నస్పెండ్ చేయబడినది. ఆ తేదీనాటికి ఇలు ఖాళీచేసి పోవాలని మేజిస్ట్రేటు ఉత్తర్వుచేశారు.

నాగభూమి సమీపాన రైలు మార్గాల రక్షణ

గ్రామసంఘాల ప్రమాణం

జోర్హాట్, మే 10: నాగభూమి సరిహద్దును అనుకొని ఉన్న రైలు మార్గాలకు జట్టు జట్టుగా ఆర్మీదళాలు కావలా ఉండగా వారి ఆ ప్రాంతంలోని గ్రామరక్షణ సంఘాల ఇటీవల సెలెస్ ఫాట్‌వద్ద జరిగిన బహిరంగ సభలో ప్రమాణం స్వీకరించాయి.

అస్సామ్ గ్రామరక్షణ వ్యవస్థ గౌరవసలహాదారు శ్రీ కె. ఎన్. బరువా ఆ సభలో మాట్లాడుతూ, నాగిదోహు విధ్వంసకచర్యలనుంచి రైలు మార్గాలను రక్షించవలసిన ఆవశ్యకతను నొక్కివక్కాణించారు.

జాతీయ బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలో స్త్రీల పోటీలో పశ్చిమబెంగాల్ (విజేత) మహారాష్ట్రను 61-38 పాయింటులతను, మైసూర్ రాజస్థాన్‌ను 48 38 పాయింట్లతోను ఓడించి ఫైనల్లకు చేరినవి.

నిన్న వర్షం కారణం మ్యాచీలు సాగలేదు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం సిబ్బందికి గ్రాట్యుయిటీ

సిండికేట్ ఆలోచన: పదవీ విరమణ వయస్సు 60 ఏళ్లుగా ఖచ్చితంగా అమలు

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్నం, మే 12: ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతరసిబ్బందికి పదవీ విరమణవయస్సు 60 ఏళ్లుగా ఇక నుంచి ఖచ్చితంగా అమలుజరుపబడుతుందని అధికారవర్గాలు తెలిసింది.

ఎలాంటి మినహాయింపు లేకుండా ఉపాధ్యాయు, ఉపాధ్యాయేతర సిబ్బందికి పదవీ విరమణ వయస్సు 60 ఏళ్లుగా అమలుజరుపాలని, మినహాయింపబడినవిద్యాలయాలలో క్రమము ఉపాధ్యాయు, ఉపాధ్యాయేతర సిబ్బందిని కంట్రాక్టు ప్రాతిపదికపై తిరిగి నియమించడము చేయనున్నదని. బదే ఉపాధ్యాయ సిబ్బంది చెందిన వారినయితే 2 ఏండ్లపాటు మాత్రమే తిరిగి నియమించవచ్చునని, ఉపాధ్యాయేతర సిబ్బంది తాలూకు అభ్యర్థి బదే ఒక ఏడాదిపాటు తిరిగి నియమించవచ్చునని సిండికేట్ కమిటీ తన నివేదికలో సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది.

పదవీ విరమణ వయస్సు పదవీకాలం పొడగింపు విషయాలను పరిశీలించేందుకు సిండికేట్ సంఘము నియమించబడినది.

పదవీ విరమణ వయస్సు దాటిన తరువాత, తిరిగి నియమించబడు పక్షంలో ఉపాధ్యాయు, ఉపాధ్యాయేతర సిబ్బందికి ప్రెసిడెంట్ పదు, తదితర ప్రయోజనా లుండవు.

ఏమైనప్పటికీ 65 మంది ఉద్యోగులను తిరిగి నియమించడమో లేకపోతే వారికి తిరిగి ఉద్యోగము యివ్వడమో చేయవలసి వుంది ఈ వరకే పొందిన ప్రెసిడెంట్ పదుకు లోడు, విశ్వ విద్యాలయంలో వ్యక్తిగతంగా వున్న సర్టిఫికేట్లను ప్రాతిపదికగా చేసుకొని గ్రాట్యుయిటీ యిచ్చే విషయాన్ని సిండికేట్ పరిశీలిస్తున్నది.

పదవీ విరమణ వయస్సు 60 ఏళ్లుగా ఖచ్చితంగా అమలు జరుపాలని గత సిండికేట్ సమావేశంలో సూచించబడినదని తెలిసింది. సిబ్బందికి గ్రాట్యుయిటీనివ్వడం యిచ్చే విషయాన్ని సిండికేట్ పరిశీలిస్తున్నది. గమనకయికమీదట, పై రెండువర్గాల సిబ్బందిని తిరిగి నియమించడం లేదా వుండదని సిండికేట్ సమ్మత ధోరణిలో ఆలోచిస్తుంది ఇప్పుడు మురు అసిస్టెంట్ రిజిస్ట్రార్లు, ఒక డిప్యూటీ రిజిస్ట్రార్ పదవీకాలం పొడిగింపుపై పరిశీలిస్తున్నారు. జోన్